

ప్రసిద్ధి చెందిన డైమండ్ ఆయిల్ ఎక్స్పెల్లరులు

భారతదేశమున తరతరాల నుంచి వేలకొలది పనిచేయుచున్నవి

సోల్ ఏజంట్లు :

కె. యల్. నరసింహారావు అండ్ సన్సు,

ఇంజనీర్లు, బెజవాడ.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 14-3-1945 No, 285

అన్నిచోట్లా పారిస్వజ్రముల ప్రశంసయే!

మా కమలములు మిక్కిలి ప్రశస్తమైనవి నమ్మకమైన సీల్ ప్యాకెట్లు.

మీ వూళ్లలోని వ్యాపారులవద్ద లభిస్తాయి.

T.S.తంగవేలుపిల్లై & G.K.సుందరరాజన్

షరాపు వ్యాపారము:

పెద్ద బజారు : తిరుచినాపల్లి :



"అయుక్తము, అవ్యక్తము"

శాన్ ఫ్రాన్సిస్కో సభకు ప్రభుత్వ ప్రతినిధుల నియామకవిమర్శ

శ్రీమాన్ రాజగోపాలాచారిగారి ప్రకటన

ఢిల్లీ, మార్చి 12 : లండనులో జరిగిన బ్రిటిషు రాజ్యాల సభకన్నూ, అమెరికాలో సాన్ ఫ్రాంసిస్కో నగరమందు జరిగిన అభి మిత్ర రాజ్యాల సభకున్నూ భారతదేశ ప్రతినిధులుగా కాంగ్రెసు తరపున భూలాభాయి దేశాయిగారును, ముస్లిం లీగు తరపున నవాబ్జాదా లియాకతాలీఖానుగారును పోవుటకు నియమింపబడవలసినదే గాని, ప్రజాప్రతినిధుల విశ్వాసమును గోల్పోయి అసెంబ్లీలో అనేక పర్యాయములు ఓడింపబడిన ప్రభుత్వపక్షము తాలూకు సర్ ఏ. రామస్వామి మొదలియారుగారుగాని సర్ ఫిరోజ్‌ఖాన్ నూనుగారుగాని నియమింపబడుట అయుక్తము. అవ్యక్తము అని సి. రాజగోపాలాచారిగారు అధిక్షేపిస్తూ ఒక ప్రకటన యిలాచేసారు.

ఢిల్లీ అసెంబ్లీ సభలో ఇప్పుడు ముస్లిం లీగుపార్టీయున్నూ కాంగ్రెసు పార్టీయున్నూ ఏకమై ప్రభుత్వ ప్రతిపాదనలను పరంపరగా ఓడిస్తున్నాయి. అసెంబ్లీలో ఆ రెండుపార్టీలు ఏకమై ఒక ఒడంబడిక కూడా చేసుకొన్నదని ఇటీవల బర్మింగుహాం నగరంలో ఒకరు ఉపన్యసిస్తూ యీ వారంలోనే అన్నారు. అసెంబ్లీ సభలో కాంగ్రెసు పార్టీ నాయకుడు దేశాయిగారును ముస్లీంలీగుపార్టీ నాయకుడు లియాకతాలీఖానుగారును లండనుసభకున్నూ సాన్ ఫ్రాన్సిస్కో సభకున్నూ ప్రతినిధులుగాలు పోవలెనని కోరినట్లయితే వారు అందుకు అంగీకరించగలరు. అందువల్ల హిందూముస్లిం ఐక్యత ఏర్పడగలదు. దానిఫలితంగా ఇండియాకు ఇంగ్లండుకు మధ్యనున్న వివాదం పరిష్కారం కాగలదు. ప్రపంచానికి చక్కనైన మార్గమును చూపించగలరు. యుద్ధంసమాప్తికావచ్చుచున్న సమయంలో వారిద్దరిని ఆ సభలకు భారతదేశప్రతినిధులుగా నియమించుట వల్ల గవర్నరు జనరలు భారతదేశానికి, ఇంగ్లండుకు ప్రపంచానికి చాలా మేలు చేయగలడు. ఇప్పుడైనను మించిపోయినది లేదు. దేశాయిగారిని, లియాకతాలీఖానుగారినీ నియమిస్తే రామస్వామి మొదలియారుగారును ఫిరోజ్‌ఖాన్‌నూనుగారుతాలూకువహించిన ప్రాతినిధ్యంవదులుకుంటారు.

జర్మనీలో ఆర్థిక రాజకీయ క్షీణదశ

ఆహార, ఆయుధసామగ్రి కొరత

(అమెరికన్ అసోసియేటెడ్‌ప్రెస్)

లండన్, మార్చి 11: జర్మనీ ఆర్థిక, రాజకీయ వ్యవస్థ క్షీణించిపోతున్న దనడానికి చిహ్నాలు ఆనాటికానాడు ప్రబలంగా కనిపిస్తున్నవి. బ్రిటిషు, అమెరికన్ రమ్యన్ సేనలు ఒక్కుమ్మడిగా సాగిస్తున్న విజృంభణే ఇందుకు కారణం. బ్రిటిషు ప్రధాని ఇటీవల చెప్పినట్లుగా మూడుదిశల నుంచీ మిత్రసేనలు పెద్దపెట్టున విజృంభించినట్లయితే, ఇక ఒక్క ఊపులో యీ రపుయుద్ధం హఠాత్తుగా సమాప్తంకావచ్చు. లండనులోని మితవాద రాజకీయవర్గాల వారు జర్మనీనుంచి తమకువచ్చిన వార్తలను జాగ్రత్తగా పరిశీలించిన మీదట ఒక విధంగా అభిప్రాయపడుతున్నారు. జర్మనులు అదనపు బలాన్ని ప్రయోగించక పోయినట్లయితే, ఇక కొన్నివారాల వ్యవధిలోనే జర్మనీలో చాలాభాగం మిత్రసేనల ఆక్రమణ కిందికిపోవచ్చునన్నదే ఈ అభిప్రాయం. జర్మనీలో రాకపోక సౌకర్యాలు ధ్వంసమై పోయినందువల్ల, జర్మనీప్రజలు క్షామబాధను ఎదుర్కొంటున్నారని మిత్రరాజ్య ఆర్థికవేత్తలు తెలుపుతున్నారు. ఆహారపరిస్థితికూడా బాగా క్షీణించిపోయింది. పైగా, మిత్రసేనలు ఆక్రమించిన భూభాగంనుంచి లక్షలాది జర్మనులువచ్చి ఆశ్రయం పొందారు. ఇదంతా ఇలావుండగా, హిట్లర్ సేనలకు మందుగుండు సామగ్రికొరతకూడా ఏర్పడింది.

చైనా-ఆగ్నేయాసియా అంగీకారం

చంకింగ్, మార్చి 11: చీనావారి ప్రకటనను బట్టి అన్ని విషయాలలోనూ చీనావారికన్నీ వాయవ్యఆసియావారికిన్నీ సమాభ్యుదయమైనట్లు తెలుస్తూ ఉంది.

వంగరాష్ట్రంలో వస్త్రాల కొరత

కేంద్ర ప్రభుత్వవిధాన విమర్శ

అసెంబ్లీలో ప్రతికూలపక్షం గెలుపు

న్యూఢిల్లీ, మార్చి 12: బడ్జెట్ చర్చ మళ్ళీ ప్రారంభమైనప్పుడు నూలు, వస్త్రస్థితిగతులు తర్కించడానికి ఏ. సి. దత్తాగారు కోత తీర్మానం ప్రతిపాదించారు.

దేశం మొత్తంమీదా అందులో బెంగాలులోను నూలు, వస్త్రం కొరవడినవని దత్తాగారు చెప్పారు. బెంగాలు వాటాతక్కువగా ఉంది. ఇతర రాష్ట్రాలవాటాలో బెంగాలుకు సగపడే లభించింది. చీరెలులేక వంగదేశం స్త్రీలు ఆత్మహత్యచేసుకున్నారని వింటున్నాం. కలత్తాలో చిరుగు ధోవతులు లేవు. శాలువా మీద కప్పిన వస్త్రాలు శ్మశానాల్లోంచి తెచ్చి బజారులో అమ్మినట్లు కూడా వింటున్నాము. ప్రభుత్వమంత్రులు పల్లెలకుపోయి ఖాదీ ప్రచారం చేస్తున్నారు. కేంద్రప్రభుత్వ సభ్యులుకూడా అలాగే చేయవలసిందని దత్తాగారనగా సభవారు గొల్లున్నారు.

సర్ అజీజుల్హక్ చెప్పిన చేనీతి వారలబోర్డు యెప్పటికి వెలుస్తుందని నవాబ్ సిద్దికీఖాన్ (ముస్లింలీగ్) ప్రశ్నించాడు. నాగపూరులో చేనేత పనివారలు సహకారసంఘం పెట్టుకుంటే తరిస్తాని ప్రభుత్వంవారు చెప్పారు కాని సంఘం పెట్టుకున్న తర్వాత యెన్నో నెలలకోగాని ప్రభుత్వం సాయపడలేదు. చాలినంత కోటాలేదు. సబబు చెప్పకుండా కోటా ఆపించారని ఖాన్‌గారు వివరించారు.

లాభాలకు అలవాటుపడి నిల్లులవారు మొదట్లో ప్రభుత్వంతో కలిసి రాలేదు. ప్రభుత్వపు కంట్రోలు ఉత్తర్వులు సర్వంగా అమలు జరగక పోవటానికి వారే కారణమని సామి వెంకటాచలం శెట్టిగారన్నారు. వస్త్ర శాఖవారి ఉత్తర్వులు సంకనగా లేక గంద్రగోళంగా ఉన్నందున సరుకు వస్త్రవ్యాపారులకి చేరట్లేదు మద్రాసువారిని బొంబాయి బట్ట కొనుక్కొనున్నారు కాని బొంబాయినుంచి ఎగుమతి పర్మిట్లు ఎన్నాళ్లకోగాని దొరక లేదు ప్రభుత్వంవారు చేనేత పనివారలను సంఘటించే ప్రయత్నం చేయలేదని ఒకటోరకం నూలు వాడేవారికి నూలు సప్లయి చేయలేదని శెట్టిగారు చెప్పారు.

బెంగాలులో నూలు, వస్త్రం కొరతగా ఉన్న సంగతి ప్రస్తావిస్తూ కోటా 150 వేల బేళ్లు అయితే వాస్తవంగా 179 వేలబేళ్లు సప్లయి ఐనవని సర్ విఠల్ చందావర్కర్ (బొంబాయి మిల్ యజమానులసంఘం) చెప్పాడు. చాటుగా బట్టలను చైనాకు పంపించడంవల్ల వస్త్ర క్షామం ఏర్పడి ఉండవచ్చును. చైనాలో గజం 10 రూపాయలు పలుకుతోంది. మొన్నటిదాకా టికెట్టు ఎగుమతులు నిషిద్ధంకాలేదు. చాలా వస్త్రం తిరిగెత్తుమీదుగా చైనా చేరిందని వింటున్నాం - రాష్ట్రాధికారులు కేంద్రవస్త్రాధికారికి లోబడి పనిచేసేట్లు ఏర్పాటైతే కంట్రోలు ఉత్తర్వులు సరిగా నెరవేరగలవని సర్ విఠల్ చెప్పాడు.

టెక్స్‌టైల్ కంట్రోల్ బోర్డు సరఫరా కమిటీలో ముగ్గురు నలుగురు కన్న మిల్లు యజమానులు లేరు. సరఫరా స్కీము తయారుచేసింది ప్రభుత్వంవారే. దేశస్థుల స్వంత ఉపయోగానికి ఆదుకోవలెనని మిల్లు యజమానులే ఆశపడ్డారు కాని ప్రభుత్వంవారు మన్యప్రాచ్యానికి ఎగుమతి చేశారు. అక్కడ ధరలకు హద్దూ పద్దూ లేక ఆయాప్రభుత్వాలు ఇక్కడ కంట్రోలు రేటుకుకొన్నదానిమీద ముప్పాతిక లాభం కొట్టారని సర్ విఠల్ వివరించాడు.

ఫళ్ల తరబడి చేనేతపనివారలు నిష్కృష్టంగా ఉంటున్నారని వాణిజ్య సభ్యుడు సర్ అజీజుల్‌హక్ తెలిపాడు. వీరు ఇప్పటి యుద్ధం వాటాన భాగపడితే దేశానికి మేలు. దేశమంతటా నూలుకొరతగానే ఉంది, బెంగాలులో మిక్కుటంగా ఉంది. అక్కడ పరిశ్రమ పెంపొందలేదు. దేశంలోకి బెంగాలులో బట్టలఖర్చు జాస్తి. ఉత్పత్తి అంత హీనంగానూఉంది. ఒకటోరకం నూలు మిల్లులకుపోగా చేనేత వారులకు లభిస్తున్నదని హక్ చెప్పాడు.

లీగ్ మంత్రివర్గాల దుస్థితి

సింధు, సరిహద్దురాష్ట్రాల్లో పదచ్యుతి

అస్సామ్ శాసనసభలో ప్రభుత్వఓటమి

యుద్ధానికి పూర్వం మనిషికి 10 గజాల బట్ట ఖర్చుతో ఇవుడంతకన్న ఎక్కువ సప్లై అవుతున్నదని సర్ అజీజుల్ చెప్పాడు. టోపధర, చిల్లరధర, అమ్మే వ్యవధి తెలుపుతూ మద్రాసులో గజం నుష్టమూడా మిల్లులనుంచి బయటకు పోవటంలేదు. వేలకొద్దీ రకాలవారీగా ఉన్న 50000 లక్షల గజాల బట్టను ముద్రవేయటం తేలికకాదు. చెదురుగా నియమభంగం జరిగితే అదే తాత్కాలికమనుకోరాదు. సరుకు నిలవచేసుకొని లాభాలు కొట్టేవారిని ప్రభుత్వం తీవ్రంగా దండిస్తున్నది.

బట్టల రేషనింగు చాలాకష్టం- ఒకేసారి బట్ట సప్లయికావటం కష్టం అయినా విచారిస్తానని సర్ హక్ చెప్పాడు.

రక్షణ సిబ్బందికి ప్రత్యేకించిన 9000 లక్షల గజాల్లోంచి ఏ. ఆర్. పి. రెడ్‌క్రాస్ వగైరా వాటికి ఇవ్వక ప్రజలకుద్దేశించిన కోటాలోంచి ఇస్తున్నారని తెలుపుతూ ఎగుమతులసంగతి ఏమని కె. సి. నియోగి (కాంగ్రెస్) ప్రశ్నించాడు. నూలు ఎగుమతి కాలేదని వాణిజ్యసభ్యుడన్నాడు నూలైతేనేం వస్త్రమైతేనేం 6000 లక్షల గజాలవస్త్రం ఎగుమతిచేశారు.

నారమడలకు బొగ్గు ఇస్తున్నందున బట్టల మరలు నడవక 480 లక్షల గజాల బట్ట తయారుకాక పోతున్నదని నియోగిగారు చెప్పారు.

తీర్మానం ఓటుకు పెట్టగా నెగ్గింది. 58 మంది అనుకూలురు. ప్రతికూలురు 45.

ఖనిజసంపద

భారతదేశ ఖనిజ సంపత్తిని గురించి ప్రభుత్వ విధానమేమని తర్కిస్తూ కె. సి. నియోగిగారు కోత తీర్మానం ప్రతిపాదించారు.

భవిష్యత్తు సంగతి ప్రస్తావిస్తూ ప్రభుత్వం ఒక విధానం నిశ్చయించినట్లు డాక్టర్ అంబేద్కర్ తెలిపాడు. జియలాజికల్ సర్వేను కొత్తగా ఏర్పాటు చేస్తాను. ఖనిజాల ఎగుమతి ఆపితే కావలసినన్ని దిగుమతి కాగలవా అనిప్రశ్నించాడు అంబేద్కర్. దేశం పరిశ్రమల మయమైతే పూర్వంకన్న విధానం ఎక్కువ చురుగ్గా ఉండాలి ప్రభుత్వవిధానం నెరవేరి బహు జనోపయోగంగా ఉంటుందా అనేది రాజ్యాంగాన్ని బట్టి ఉంటుందన్నాడు అంబేద్కర్.

ఆహారశాఖను నిరసిస్తూ ఆనంగ మోహనరాంగారు ప్రస్తావించిన భినవరంనాటి కోత తీర్మానం ఆతర్వాత ఓటుకువచ్చి నెగ్గింది. అనుకూలురు 57 ప్రతికూలురు 43.

ఫిల్లంగు, మార్చి 12 : శాసనసభలో ఇన్నాళ్ళ అస్సాం ప్రభుత్వం ఓడింది. ఫిల్లంగు సివిల్ కోర్టస్ ఎండ్ బాస్ బిల్స్-1944 అస్సాం కౌన్సిలువారు ఆమోదించినది వైద్యనాథముర్జీ ప్రతిపాదించగా ప్రభుత్వం యెదిర్చింది. 29 ఓట్లు అనుకూలంగాను 26 ప్రతికూలంగాను ఓట్లు వచ్చినవి. లోహిణీ కుమారచౌదరీ ప్రతిపాదించిన అస్సాం ఎండ్ రివిన్యూబిల్లుకు సభవారు ఆమోదించారు.

సింధు మంత్రివర్గం రాజీనామా

కరాచి, మార్చి 13:

హిదాయతుల్లా మంత్రివర్గం రాజీనామా యిచ్చింది.

కాంగ్రెసు పక్షసభ్యులను ముస్లింలీగు బ్రతిమాలుతోంది

కరాచీ, మార్చి 12: స్వతంత్ర పక్ష మహమ్మదీయుడు గానే సింధు రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చేర్చబోబడిన ఖానుబహదూరు హాజీ మాలాబక్షుగారు నేడుసాయంత్రం సింధురాష్ట్ర గవర్నరుతో అరగంటసేపు మాట్లాడిరి. ప్రధాన మంత్రియైన సర్ గులాం హుస్సేనుగారు తనకుప్రదానిన ఉత్తరమును గవర్నరుగారికి చూపించారు.

సింధురాష్ట్ర అసెంబ్లీ సభలో కాంగ్రెసుపార్టీ నాయకులైన ఆర్. కే. సిధ్వాగారి మీదను, కాంగ్రెసుపార్టీ సభ్యులను మేఘరాజ్‌లాలుగారి మీదను ఇది వరలో జారీచేయబడిన నిషేధపుటుత్తరువులు నేడు రద్దు చేయబడెను. వారు వెంటనే అసెంబ్లీ సభకు హాజరైనారు కాని, వచ్చే పరికి నాటి సభ ముగిసినది. సిధ్వాగారితో జి. యం. సయ్యదుగారు కలిసికొని మాట్లాడిరి. సమగ్రమైన ముస్లిం లీగు మంత్రివర్గాన్ని ఏర్పాటుచేస్తే కాంగ్రెసుపార్టీ సభ్యులు ఆ మంత్రివర్గాన్ని పార్శ్వించి దానిని బలపరచినట్లయితే, కాంగ్రెసుపార్టీ సభ్యులందరినీ నిర్బంధవాసము నుండి విడిచిపెట్టించెదమని సయ్యదుగారు సిధ్వాగారితో అన్నారు. కాంగ్రెసుపార్టీకి చెందిన అసెంబ్లీ సభ్యులను విడిచిపెట్టెదమని ఆశలు పుట్టింపి, ముస్లింలీగుపార్టీ మంత్రివర్గమును కాంగ్రెస్ పార్టీవారు ఆమోదించడానికి దీనినొక యెరగా చూపించ నక్కరలేని సిధ్వాగారు అన్నారు. కాం

2 వ పేజీ చూడుడు

జపాన్ ఓడిపోయేదాకా

కాంగ్రెస్‌వారిని వదలరా?

లండన్, మార్చి 12: భారత కాంగ్రెస్ నాయకులను జపాన్ ఓడిపోయే పర్యంతంకానీ, లేక వారు ప్రభుత్వాన్ని తృప్తిపరిచే వరకూకానీ విడుదల చేయరాదని ప్రభుత్వంవారి ఉద్దేశమా అని లేపు (గురువారం) సోర్సెస్ కామన్స్‌లో ఎమెరీని అడుగుతాడని తెలుస్తోంది.

జర్మన్ ధైర్యం

బర్లిన్, మార్చి 12: జర్మన్ రేడియోలో ఈ విధంగా చెప్పింది.

యూరపులో ఉన్న అన్ని జాతుల కార్మిక ప్రతినిధులున్నూ గోబెల్స్ దగ్గిరకు వచ్చారు. గోబెల్స్ ఈవిధముగా చెప్పాడు. "ప్రపంచములో శత్రురాజ్యాలవారు అందరున్నూ జర్మనీలో రీచ్‌ను కార్మికుల సాయముతో కూలిత్రోయవలచినట్లు ప్రకటిస్తున్నారు. ఇందువల్ల ఏమీ ప్రయోజనము లేదు. ఈవిధంగా జరుగుతుంది అనే సూచనలు అయినా లేవు.

ఆం. రా. కాం. అసెంబ్లీ రాయబారము

మహాత్ముని సముఖమున సంశయ నివారణ

వార్ధా, మార్చి 12: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ ప్రెసిడెంటు కే. చంద్రమౌళిగారు యీ క్రిందిరీతిగా ఒక ప్రకటన చేశారు.

1. చంద్రమౌళిగారు, 2. పంజీవరెడ్డిగారు, 3. యస్. రామస్వామిగారు, 4. ఏ. కాశేశ్వరరావుగారు, 5. బాపినీడుగారు, 6. పల్లంరాజుగారు వర్కింగుకమిటీ సభ్యులు ఒక రాయబారవర్గంగా గాంధి మహాత్ముని వద్దకు (సేవాగ్రాం) వెళ్లి తమకు గల సంశయములను నివేదించిరి.

మూలవిద్య, ఖద్దరు, గృహపరిశ్రమలు విషయంలో ఆర్యనాయకంగారి ఆశాదేవిగారిని జాజూజీగారి జదుర్భాయిగారిని అడిగి తెలిసికోవలెనని మహాత్ముడన్నాడు. ఇంకా అవసరమైతే, తనవద్దకు వచ్చి మాట్లాడవచ్చు నన్నాడు. కార్మిక సంస్థల విషయంలో గుజ్జరీలాలు నందుగారిని అడిగి తెలిసికోవలెనన్ని లేదా సొంతబుద్ధిని ఉపయోగించి స్వతంత్రంగా వ్యవహరించవలెనని మహాత్ముడన్నాడు.

(2 వ పేజీ చూడుడు)

క్యుస్ట్రిన్ రష్యన్ల వశమైంది

డాన్జిగ్ గ్డిన్యాప్రాంతంలో జర్మన్ల వెనుకంజ

మాస్కో, మార్చి 12: మార్షల్ యుకోవ్ సేనలు క్యుస్ట్రిన్‌పట్టాన్నీ కోటనూ లోబరుచుకొన్నాయి. ఈపట్టణం ప్రధానమైన రారపోకల కూడలి. ఓడర్‌నదిమీద జర్మన్లకు రక్షగా ఉంది. ఈ పట్టణంకోసం చాలారోజులు యుద్ధం జరిగింది. ఇదిలో బడడంవల్ల రష్యన్లు బర్లిన్ మీదికి పోయేందుకు మార్గం ఏర్పడింది.

రష్యన్లు క్యుస్ట్రిన్, ఫ్రాంక్‌ఫర్టుల మధ్య నిర్విరామంగా ముట్టడులు జరుపుతున్నారనీ, అపారమైన విమానబలంవారికి తోడ్పడుతోందనీ, ఐనా ఆ ముట్టడులను తాము ఎదుర్కొని చెదరగొట్టేశామనీ జర్మన్ అధికారవర్గంవారు ప్రకటించినట్లు అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాశాడు. డాన్జిగ్ గ్డిన్యా ప్రాంతంలో మూడు సోవియట్ బలగాలు జర్మన్లను వెనక్కు నెట్టుతూ ముందుకు తూగుతున్నాయని జర్మనులే ప్రకటించారు. డాన్జిగ్‌కు ఆగ్నేయాన 15 మైళ్లల్లోగల లెక్‌జూ వశమైంది.

హంగరీలో తాము రక్షణ యుద్ధానికి పూనుకోవలసివచ్చిందని జర్మనులే ప్రకటించారు. బాలటాన్ సరస్సువద్ద జర్మను టాంకులతోనూ, కాల్బలంతోనూ జరిపిన ముట్టడులు విఫలమైనాయి.

కనిగ్స్‌బర్గ్‌యుద్ధం దీర్ఘకాలం జరిగేటట్లు చేయడానికి జర్మన్లు తంటాలుపడుతున్నారు. డాన్జిగ్ నుంచి గ్డిన్యాకు రాకపోకలు తెగిపోకుండా చేసుకోవడానికి కూడా వాళ్లు బహుప్రయత్నపడుతున్నారు.

ఇండియా గవర్నమెంటు

3% రెండవ విక్టరీ ఋణము 1959-61

1959 ఆగస్టు 15 వ తేదీకి ముందుకాకుండాను, 1961 ఆగస్టు 15 వ తేదీకి దాటకుండాను సరికి సరి చెల్లింపబడును.

చందాలు నగదుగాగాని, చెక్కులద్వారాగాని, మితములేని మొత్తములో 1945 మార్చి 19 వ తేదీ నుండి తిరిగి తెలియపరచువరకు తీసికొనబడును.

జారీచేయు వెల రు 100/-లు. 1945 ఫిబ్రవరి 15 వ తేదీ నుండి వడ్డీలెక్క కట్టబడును. కాబట్టి 1945 మార్చి 19 మొదలు మార్చి 24 వరకు నూటికి రు 0-2-8 వంతునయున్నూ తరువాత ఒక్కొక వారమునకు 8 పైసల వంతున హెచ్చింపుతోయున్నూ పత్రములు కొన్నతేదీకి మొత్తము వడ్డీలో నుండి మినహాయింపబడును.

బొంబాయి, కలకత్తా, కాన్పూరు, ఢిల్లీ, మదరాసునందలి రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులలోను ఇతర స్థలములలో యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలలోను గవర్నమెంటు ట్రెజరీలన్నిటిలోను దరఖాస్తులు తీసికొనబడును.

పూర్తి వివరములకు యీ ఆఫీసులలోను బ్రాంచీలలోను ట్రెజరీలలోను దేనికైనా వ్రాసి తెలిసికొనవచ్చును.

S. S. S.

భారతదేశమంతా వేనోళ్ళతో చాటుచున్నది.

వినండి!

పువ్వుపువ్వున పదుపు పొదుపలేదా చేటి అటుచె మీరును మీయ అల్పార్జనముల నర్టిపెట్టెలలో చక్కనేయండి.

కొంగుబంగారము కొంచెము పెరుగునా? ఇది పెరిగి మీకిచ్చు హెచ్చు మొత్తములు

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు.

బుద్ధిమంతుడుచేయు పొదుపరితనము

12 సంవత్సరములలో

రు 5 లు రు 7-8లకు పెరుగును.
రు 10 లు రు 15 లకు ,,
రు 50 లు రు 75 లకు ,,
రు 100 లు రు 150 లకు ,,
రు 1,000 లు రు 1,500 లకు ,,
రు 5,000 లు రు 7,500 లకు ,,

దొరకు చోట్లు—పోస్టాఫీసులు, సేవింగ్సు బీరోలు, అధికారము పొందిన ఏజంట్లు.

A.A. & S N. S. 9.

హానెఫ్‌లో వీధిపోరాటం

కోబ్లెంజ్‌కు మైలులో మిత్రసేనలు

పారిస్, మార్చి 12 : అమెరికన్ ప్రధమ సైన్యబలగాలు ఇవ్వాళ రైన్‌నది తూర్పుగట్టున ఉన్న జిన్‌స్టర్‌హాన్‌ను దాటి ముందుకు పోయినాయి. ఈ పట్టణం లిన్జ్‌కు తూర్పున 3 మైళ్ళల్లో ఉంది.

అమెరికన్లు రీన్ ప్రీట్‌బాష్‌కు ఉత్తరాన, దక్షిణాన రైన్‌నదిని దాటారని జర్మన్లు ప్రకటించారు. ఈ ప్రదేశం రెమాజెన్ వంతెన తూర్పు చివరను, హానెఫ్‌కు దక్షిణాన మైలున్నరలో, ఉన్నది. హానెఫ్‌లో తీవ్రమైన వీధిపోరాటాలు జరుగుతున్నాయనీ, అమెరికన్లు హానెఫ్‌లో ఇంకోదిశనుంచి ప్రవేశించారనీ జర్మన్లు ప్రకటించారు.

రెమాజెన్ స్థావరం ఇప్పుడు పన్నెండున్నర మైళ్ళ మేర విస్తరించి ఉందనీ, ఆ స్థావరంపై నిష్ఫలప్రయత్నం తురిపిస్తున్నారనీ కూడా జర్మన్లు ప్రకటించారు.

ఆర్మిమ్, బాన్‌లమధ్య ఉభయ పక్షాలూ సైన్యాలను సమీకరించుకొంటున్నాయి.

అమెరికన్ తృతీయ సైన్యం మోసెల్లీనది ఉత్తరపుగట్టు వెంబడే నాలుగున్నరమైళ్ళ ప్రదేశం నెలిచింది. ఇక్కడ జర్మన్లకిక, కోబెమ్, టిల్ల మధ్య, 10 మైళ్ళ చెక్కమాత్రం ఉంది. కాని ఇక్కడ్నించి కూడా వాళ్ళను తరిమివేయడం త్వరలోనే జరుగుతుంది.

రైన్ మీద పదోక ఆరమైళ్ళ మేర మించి జర్మన్లకు వెళ్ళగొట్టి అమెరికన్లు కోబ్లెంజ్‌కు ఒక మైలులోకి చేరారు.

WANTED

Application will be received up to 25 th March 1945 from qualified candidates for the post of a Demonstrator in Physics in the Andhra Medical College, Vizagapatam. For further particulars please see Part I B Fort St. George Gazette Dated 27-2-45.

Andhra Medical College, Vizagapatam. | F.A.B. Sheppard, Major, I. M. S., Principal.

నోటీసు

తూ॥ గో॥ జిల్లాకోర్టు, రాజమండ్రి.
O S 36 of 85.

వాద్లు: రంధి సూర్యనారాయణమూర్తివగైరా ప్రతివాదు :—రంధి అప్పలస్వామివగైరా.

సదరు పై నెంబరు దావాలో వుభయవాదుల తాలూకు యీ క్రింద తెలియబరచిన ఆస్తి ది 9-2-45 తేదీ గల కోర్టు వారి వుత్తరువు ప్రకారం బహిరంగపు వేలంలో రిసీవరువల్ల అమ్మబడును.

షరతులు

1. వేలం కోర్టువారు ఖాయపరచేపద్ధతిని.

2. రిసీవరుపాట కొట్టివేసిన వెంటనేపాట మొత్తంలో ¼ వంతు పాటదారు రిసీవరుకు చెల్లించవలెను.

3. మిగతాసొమ్ము, స్టాంపు, రిజిస్ట్రేషను ఖర్చులతో పాటు 15 రోజుల లోపుగా చెల్లించవలెను.

— ఆస్తివివరం

తూ॥ గో॥ జిల్లా రాజమండ్రి 18 వ వార్డులో వున్న శ్రీ రాధాకృష్ణా రైసు మిల్లు ధాన్యపుకొట్లు.

ఇంజను పైనం : నెం 50418 రు. రష్టన ఆయిలు యింజను.

హార్సుపవర్: 50. రోజు 1-కి 250 నుంచి 300 బస్తాలు ఆడును (Raw)

వేలం స్థలం : మిల్లువద్ద.

వేలం తేదీ : 27-3-45 సా॥ 4 గంటలు.

మరా : వివరములు రిసీవరు ఆఫీసులో తెలుసుకోవచ్చును.

వేలమూరి నరసింహేశ్వరశర్మ,
రిసీవరు & అడ్వొకేటు, ఇన్నీసుపేట.
రాజమండ్రి, 5-3-1945.

వేలము నోటీసు

10-12 Horse power Lister oil Engine అందుకు సంబంధించిన యావతు సామానులన్నూ shed ఇటుక గోడలు తాలూకు యిటుకలూ, నాలుగాల్లు zinc sheets న్నూ రేపల్లె డి॥ ముం॥ కోర్టువారి వుత్తరువుల ప్రకారం గుంటూరుజిల్లా తెనాలి తాలూకా మూల్పూరుగ్రామంలో 22-3-45 తేదీన్న వగలు 12 గంటలలగాయితు సాయంత్రం 5 గంటలలోపుగా వేలం వేయబడును వేలంపాటదారులు రిసీవరుగారివద్ద నుండి తెప్పించుకోవచ్చును.

రేపల్లె, 6-3-45. } తురగా రాధాకృష్ణరావు BA.BL. రిసీవరు, వకీలు, రేపల్లె.

వేలం నోటీసు

ఒరిస్సా ప్రదేశాంతర్గత గంజాం జిల్లా కల్లికోట ఆకగడ జమీందారీలలో అడ్డ ఆకులు విసర్జ నిమిత్తం విశేషముగా లభించును. ఒక సంవత్సరమునకు గాని అంతకు మించిన వ్యవధికి అడ్డ ఆకులు తీసుకొనుటకు సర్వ స్వాతంత్ర్యపు హక్కు (Monopoly) కల్లికోట యెస్టేటు దివాను వారి ఆఫీసులో 15-4-45 తారీఖున బహిరంగ వేలము వేయబడును. వేలము పాడువారు, స్వయముగా గాని, అధికారపత్రము కలిగియున్న యేజంటు ద్వారాగా గాని పాడవచ్చును. వేలము పాడుటకు ముందు ప్రతి వేలముదారు 200 రూ॥ పాయిలు అడ్వాన్సు కట్టవలెను. వేలము ఆఖరున గుత్తదారు తప్పక తిక్కినవారి సొమ్ము వెంటనే వాపసు చేయబడును. వేలము ఖాయమైన 15 దినములలోపల చతుర్థాంశము సొమ్ము యెస్టేటు ట్రెజరీలో జమకట్టి మరతులు రిజిష్టరు చేయవలెను. అట్లు కాని యెడల డిపాజిటుచేసిన ధరావతు సొమ్ము బజ్యాప్తు చేయబడుటయే గాక తిరిగి వేలము చేయబడును. ఇంతకు సంబంధించిన సమస్తము ప్రథమ గుత్తదారుడు యిచ్చుటకు బాధ్యుడు, గుత్తదార్లు గుత్త మొత్తం వాయిదా ప్రమాణం సీదాగా చెల్లించి అడవి నుండి వచ్చే ప్రతి బండెరు ఆకులకు 1-0-0 రూపాయ చొప్పున పన్ను కట్టవలెను. పూర్తి వివరములు తెలియగోరువారు దివాను, కల్లికోట, ఆకగడ, బందిపి P. O. Khallikota చిరునామకు వ్రాసి తెలిసికొనగలను.

దివాన్,
కల్లికోట, ఆకగడ, అండ్ బరిది యెస్టేట్సు.

మిత్ర & కంపెనీ లిమిటెడ్
అమృతసర్ (పంజాబ్)
మంచైనదీ ద్రాక్షారసము, బ్రాందీలు, విస్కీలు, షాంపేనులు, బీరులు, లుంగుచ ఇతర విశేషవిధముల దీపిల్లు.
వివరములకు వ్రాయుడు:—
MITTRA & Co, Ltd.

గంటలపంచాంగం

తారణ సం॥ ఫాల్గున బ॥ అమా॥ 1945 సం॥ మార్చి 14 బుధవారం

బు॥ అమా ప 10 55పూ॥ భా సా॥4-3వర్జ్యం రా 12-58 మొ 2-27 వరకు.

పార్థివ సం॥ అధిక చైత్రము శు॥ ప్రథమ మార్చి 15 గురువారం

సు॥ శు-పా ఉ 8-28 విది తె 5-54 ఉ॥ భా ప 2-18 వర్జ్యం రా 1-24 మొ 2-28 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఫాల్గున బ॥ అమా॥ బుధవారము

లీగు మంత్రివర్గాలు

సరిహద్దురాష్ట్ర మంత్రివర్గం పైన ప్రతిపాదింపబడిన విశ్వాస రాహిత్య తీర్మానం ఆరు వోట్ల భేదంతో రాష్ట్రశాసనసభలో ఆమోదించబడింది. తత్ఫలితంగా సరిహద్దురాష్ట్ర ప్రధాని సర్దార్ మహమ్మద్ ఔరంగజేబు ఖాన్ గారు మంత్రిపదవులకు రాజీనామా సమర్పించారు. నూతన మంత్రివర్గ నిర్మాణాన్నిగురించి కాంగ్రెసుపక్ష నాయకులైన డా॥ ఖాన్ సాహేబు గారితో సరిహద్దురాష్ట్ర గవర్నరు గారు సంప్రతించారు. ఖాన్ సాహేబుగారు ఒకటి రెండురోజులు వ్యవధికోరారు. అంతవరకు గవర్నరుగారు ఔరంగజేబు ఖానుగారిని అధికారంలో వుండమన్నారు. సింధు రాష్ట్ర ప్రధాని సర్ ఘులాం హుసేన్ హిదయతుల్లా గారు నిన్నటి వుదయం సింధు గవర్నరుగారిని సందర్శించారు. వీరు కూడా తమ అమాత్యపదవికి తిలోదకాలువిడిచినట్లు వార్త పొక్కింది. అయితే ప్రధానామాత్యులుగాని ప్రభుత్వం వారు గాని ఈ వార్తను ఇంకా ఖాయపరచలేదు.

సింధు, సరిహద్దు రాష్ట్రాలు రెండూ ముస్లింలీగు కు రెండు పెట్టని గోడలు. రెంటిలో ఒకటి కూలి పోయింది. రెండవదాని స్థితి అసనాటుగా వున్నది. సరిహద్దు రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రి పదవుల నాక్రమించడం తొంభై తొమ్మిది పాళ్లు సంభవం. సింధులో కాంగ్రెసు సహకారానికై లీగు పార్టీ సభ్యులు కాళ్లావేళ్లాపడుతున్నారు.

ముస్లింలీగుకు మొదట సరిహద్దు రాష్ట్రంలో సూది మొన మోపజాలినంతస్థానంకూడా వుండేది కాదు. కాని, కాంగ్రెసు వారు కారాగారాలు అలంకరించడం చేత ముస్లింలీగు మంత్రిస్థానాలను ఆక్రమించటానికి వీలైంది. కాంగ్రెసు సభ్యులు ఏనాడైతే చెఱసడిచి బయటికి వస్తారో ఆనాడు తమకు స్థాన భ్రష్టత తప్పదని లీగు మంత్రివర్గంవారికి రూఢిగా తెలుసు. అందుచేత ప్రభుత్వమూ, లీగు మంత్రి వర్గమూ సరీకై కాంగ్రెసు శాసన సభ్యులను కారాగారాల్లోనే అట్టి పెట్టి ఇంత వరకు యథేష్టంగా అధికారం చెలాయిస్తూ వచ్చారు. కాంగ్రెసు సభ్యులు కొందరు విడుదల అవటంతో ముస్లింలీగు యొక్క అసలు పన బయటపడింది.

సింధురాష్ట్రపు పరిస్థితులు ఇంతకంటె విచిత్రమైనవి. సింధు మంత్రివర్గ మిప్పటికి ఏ యే జెండా మీద మారులో మారింది. కీర్తికాయుడైన అల్లాబక్షుగారిని ప్రభుత్వం బర్తరపు చేసింది మొదలు సింధులో ముస్లింలీగు తన కాలు నిలవ తొక్కుకొనేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నది. కాని, యాదవకులంలో ముసలముద్భవించినట్లు లీగు రాష్ట్ర సమితికీ, లీగు ప్రధానికీ కలతలు జనించడంచేత ప్రధాని సర్ ఘులాం హిదయతుల్లాగారు లీగుపార్టీకి చెందని ఖాన్ బహదూర్ మూలాబక్షుగారి సాయ మపేక్షించ వలసి వచ్చింది. మూలాబక్షుగారు కీ. శే. అల్లాబక్షుగారి సోదరులు. స్వతంత్ర ముస్లిం కక్షికి చెందినవారు. ముస్లింలీగు సభ్యులు కానట్టి వీరిని మంత్రివర్గంలో చేర్చుకోటానికి లీగు నాయకులైన జిన్నాగారి కొంతమాత్రం నచ్చింది కాదు. ముస్లింలీగు ఒక్కటే ముసల్మానులకు ప్రతినిధి సంస్థ అనికదా లీగు నాయకుని ప్రతిజ్ఞ! లీగు ముద్ర లేని స్వతంత్ర వ్యక్తులను మంత్రి వర్గంలో చేర్చుకొనడం వల్ల ఈ ప్రతిజ్ఞకు భంగం వాటిల్లుతుంది. అందుచేత, జిన్నాగారి ఆజ్ఞమేరకు ముస్లింలీగు కార్యవర్గం సర్ ఘులాం హిదయతుల్లా గారిని మందలించింది. మూలాబక్షుగారి సాయ మపేక్షిస్తూ సింధుప్రధాని వారికి వ్రాసిన లేఖలో జిన్నాగారు తమ చర్యలను ఆమోదించకపోయిరేని మూలాబక్షు గారిని రాజీనామా పెట్టమని గాని, లీగులో చేరమనిగాని నిర్బంధించము అని వ్రాతమూలకంగా పూచీ పడ్డారు. మూలాబక్షుగారు మంత్రి పదవిని త్యజించేటందుకు నిరాకరించినట్లు తెలుస్తున్నది. కాబట్టి, సర్ హిదయతుల్లాగారు మంత్రి పదవులకు స్వస్తిచెప్పక విధిలేదు.

సింధు, సరిహద్దు రాష్ట్రములలో రాజకీయపరిస్థితులు ముందే విధంగా పరిణమించినా ఒక్క విషయంమాత్రం స్పష్టంగా తేలిపోయింది. ఈ రెండు రాష్ట్రాలలోనూ ముస్లింలీగుకు వుండే బల మేపాటిదో విదితమైంది. కొందరు కాంగ్రెసుసభ్యులను నిర్బంధంలో వుంచటంచేత తప్ప లీగు మంత్రివర్గాలను ప్రభుత్వం నిలవబెట్టలేదని బహిరంగమైంది. అధికార వాంఛాపరులైన కొద్దిమంది వ్యక్తులు తప్ప ముస్లిం ప్రజాసామాన్యం చాలావరకు జాతీయ భావ సమన్వితమేనని స్థాపితమైంది. పంజాబు, బెంగాలు, అస్సాము రాష్ట్రాలలో నైనా ముస్లింలీగుకు స్వతస్సిద్ధమైన, అకృతిమ బల ప్రతిష్ఠలు లేవు. ముస్లింలీగు వారి మూర్ఖపద్ధతులనుగాని, ప్రభుత్వంవారి పెడకక్షితనాన్నిగాని దేశం హర్షించడం లేదని గుర్తుచేసేటందుకు ఈ రాష్ట్ర పరిస్థితులకంటే వేరే నిదర్శన మవసరము.

ప్రవాసీ ఆంధ్రనాట్యసభ

విశ్వంతర శ్రవణం

కొత్తఢిల్లీ, మార్చి 6: ఇచటి ప్రవాసీ ఆంధ్రనాట్యసభవారు ఫిబ్రవరిలో రెండు నాటకాలు ఆడారు. భమిడిపాటి కామేశ్వరరావు, గారిది ఎపుడూ ఇంతే అనే నాటకము, నండూరి బంగారయ్యగారిది ఖడ్గతిక్కన' అనే నాటకము సుష్టుగా, ప్రదర్శించారు.

ఈ సభ యాజమాన్యాన ఆనుంచర్ల గోపాలరావుగారు వారి విశ్వంతర నాటకం చదివి వినిపించారు. ఆజంతాచిత్రం పేరిట వ్రాసిన ఈ నాటకానికి ఇతివృత్తం బౌద్ధమతం.

పూనా ఆంధ్రుల సంఘం

పూనాలోని ఆంధ్ర ఎసోసియేషన్ వారు 1944 లో తెలుగు పండగలన్నీ వైభవంగా చేసినారు. శ్రీ పారుపల్లి రామకృష్ణయ్యగారి సమ్యగ్జ్ఞపూర్తి చేశారని వారి వార్షిక నివేదికవలన తెలుస్తున్నది. సంఘ ఆర్థికస్థితి బాగున్నది. బహిరంగ సభలవల్లను, ఉపన్యాసాలవల్లను, గ్రంథాలయంవల్లను, స్త్రీ శాఖవల్లను పూనా ఆంధ్రుల సామాజికతకు ఈసంఘం ఉపయోగిస్తున్నది.

స్వామినాథన్ కేసు

మద్రాసు హైకోర్టులో సర్ సర్వా వాదన

చెన్నపురి, మార్చి 13: రాజమండ్రి జాయింట్ మేజస్ట్రేటు స్వామినాథనూ, తెంచిక్లాకు కూలి అచ్యుతరామయ్య కోర్టులో కట్టిన డబ్బు కొంత తిరిగి రానే కేసు సందర్భాన వచ్చిన అప్పీలులో న్యా॥ వార్డ్సువర్తు, న్యా॥ మహబుద్దీన్ గారల ఎదుట మొదటి ముద్దాయి స్వామినాథన్ తరపున సర్ తేజబహదూర్ సప్రూ గారు వాదిస్తూ ఇట్లా చెప్పారు:— 1941 డిసెంబరు 8 వ తేదీన కోర్టులో కట్టిన రూ 800 మొదటి ముద్దాయి తీసుకొన్నాడని ఆరోపణ ఉన్నది. ఈడబ్బు ఇతను తీసుకున్నాడనటానికి తగిన ఆధారం కనిపించదు. ఆరోజున తాలూకా ఆఫీసులో అతను కోర్టుపెట్టాడన్నారు. జాయింటు మేజస్ట్రేటు కోర్టు డయిరీ దాన్ని బలపరచదు. ఆనాడు మొదటిముద్దాయి తాలూకా ఆఫీసు ఇన్ స్పెక్షను చేస్తున్నాడని ఒక సాక్షి తర్వాత చెప్పాడుగాని ప్రిలిమినరీ ఎంక్వయరీలో అల్లా చెప్పలేదు. తన ద్రోహబుద్ధిని కప్పి పుచ్చటానికి కేసును ముద్దాయి వాయిదా వేశాడనటం నమ్మదగింది కాదు. ఆధారమూ లేదు. ఈ సందర్భంలో సబ్ ఇన్ స్పెక్టరు నరసింహం సాక్ష్యం నమ్మదగింది కాదు ఎందుచేత నంటే అతను తీసుకువచ్చిన విరాధారమైన న్యూసెన్సు కేసులో అతన్ని మందలించి ఇల్లాంటికేసు లెప్పుడు లేవద్దని పంపాడు. అందువల్ల అతను ఇతనిపై కార్పణ్యంవహించి పగపూనాడు. ఆ నాడతను ధాశేశ్వరంలో ఉంటూ రాజమండ్రిలో ఉన్నానని డయిరీ వ్రాశాడు. ప్రాసిక్యూషనువారు దాఖలుచేసిన డయిరీలు పూర్తిగా ఆధారంగా తీసుకొనగూడదు. అవి పరమ ప్రామాణ్యాలుకావు. ఏదైనా కేసునుబట్టే పనిగా తగిన కారణాలులేకుండా ఒక న్యాయాధికారి వాయిదావేస్తూంటే జిల్లా మేజస్ట్రేటుగాని, హైకోర్టు వారుగాని జోక్యం చేసుకోవచ్చు. అంతేగాని ఒక కేసును ఆరుసార్లు వాయిదా వేశారన్నందువల్ల అదేదో దురుద్దేశ్యంతో చేశారనటం పొడిగాదు. ఆ విధంగా చెబితే చాలామంది న్యాయాధికార్లకు అవస్థరస్తుంది.

న్యా॥ వార్డ్సువర్తు:—ఆయితే సెబర్బు మార్కు చేసిన నోట్లు మొదటి ముద్దాయి ప్రమేయం లేకుండా రెండవ ముద్దాయి తీసుకు వెళ్లాడంటారా? అది ప్రమాదం కాదూ?

సర్ సప్రూ:—ఆడబ్బు ఎవరు తీసుకు వెళ్లినా ప్రమాదాన్ని కొంట కొన్నవారే అవుతారు. అయితే కోర్టులో డబ్బు అవసరం, ఇబ్బంది కలగకుండేటట్లు అతనే తీసుకుపోయి ఉంటాడు కేసును వాయిదా వేసినంత మాత్రాన ఇతనే దురుద్దేశ్యంతో ఆ పని చేసిఉంటాడనటం న్యాయం కాదు.

తరువాత రూ 75 ల మొత్తం, ఈ మొత్తాన్ని కౌన్ స్టేబిల్ రెండవ ముద్దాయికే ఇచ్చానని రెండు సార్లు చెప్పున్నాడు. తరువాత మొదటిముద్దాయికే ఇచ్చానన్నాడు ఈ సాక్షికి జ్ఞాపకశక్తి కొరవడి యుండవచ్చునని సెషన్సు జడ్జి అంటున్నాడు. ఈ తత్తప్పడు, త్రిక్స్ చెయ్యవచ్చునుగాని ఒక ముద్దాయికి దెబ్బతగిలేప్పుడు ఇల్లాంటి వెలగాటాలు కూడదు. ఒకవంక ఇతని సాక్ష్యం నమ్మదగిందిగా లేదన్నారు. అయితే 1940 జనవరినుంచి 1942 ఏప్రిల్ 17 వ తేదీ దాకా తను కుట్ర నేరం ముద్దాయి లిద్దరిమీద ఆరోపించాడు కాబట్టి, ఈ మొత్తం ఆకాలంలో కట్టబడింది కాబట్టి అతను పుచ్చుకున్నాడని నమ్ముతున్నానని జడ్జి చెప్పాడు. నేను ఇన్ని కేసులు చూశానుగాని ఈసాక్షి ఇచ్చినటువంటి సాక్ష్యాన్ని ఏజడ్జీగూడా పుచ్చుకునేవాడని నే ననుకోను.

తర్వాత మరో 25 రూ॥ లసందర్భంలో. ఈ సొమ్ము ఆనరరీ మేజస్ట్రేటుకోర్టునుంచి వచ్చినమాట వాస్తవమే. రెండవముద్దాయి పుచ్చుకుని తిరిగి నిన్న మాటా నిజమే. రు 25 లు కోర్టుకు ముట్టినవని మొదటి ముద్దాయి అక్కౌంటెంటు జనరల్‌కు వ్రాసినమాటా సత్యమే. ఇందులో కుట్ర ఏది ?

న్యా॥ వార్డ్సువర్తు:- డబ్బువచ్చింది. పోయింది.

సర్ సప్రూ:- రెండవముద్దాయి కాజేశాడు.

న్యా॥ వార్డ్సువర్తు:-ఛార్టి పప్పగింతలు జరిపేటప్పుడైనా హెడ్ క్లార్కు పట్టేశాడా ఈ మొత్తం చేర్చలేదా? మామూలుగా అల్లాచేస్తారే ?

సర్ సప్రూ :- మీ ప్రశ్నలోనే సమాధానంఉంది. బెంచిక్లార్కును సాక్షిగా ఉదహరించాడుగాని అతని పరీక్షించలేదు. అతనిసాక్ష్యంలేని సందర్భంలో మొదటి ముద్దాయి ప్రమేయంలేకుండా, ఎప్పుడు డబ్బువస్తుందా ఎప్పుడు కాజేద్దామా అని కూర్చునే రెండవముద్దాయే తిరిగేశాడనాలి.

తర్వాత ఒక దొంగతనం కేసులో 27½ తులాల బంగారు రేగటూ నాల్గు రూ 100 కరెన్సీ నోట్లూ కోర్టులో కట్టారు ఈ కేసు ఏడాది అయ్యాక ఉడ్‌గారి కౌలుకు పరిష్కారమైంది. జరగి 3 వ తేదీన రాజమండ్రిలో, ముద్దాయిలో ఒకరు కొంగ అడ్డాలి కోర్టులో హాజరుపెట్టారు. కౌన్ స్టేబిల్సు అయిన 50, 51 ప్రాసిక్యూషను సాక్షులు చెప్పారు: నాకు తెలుగు రావంకులు ఈ స్వాధీనపర్చిన మీ కంఠిగా నన్నచెప్పలేను. వీళ్లు జెయిలరోలో జె. యం. వారికి కోర్టులో అని వ్రాశారు, జె. యం. వారి కోర్టులో కట్టి ఉంటారు. కాని జె యం. కే. స్వయంగా ఇచ్చి ఉండరు.

న్యా॥ వార్డ్సువర్తు:— జె. యం వారికి కోర్టులో అనటానికీ, జె. యం. వారి కోర్టులో అనటానికి చాలా తేడా ఉంది. నాకు తెలుసు. కౌన్ స్టేబిల్సు ఇంత విలువగల వస్తువులు కోర్టులో ఎన్నడూ కట్టరు.

సర్ సప్రూ: వారికర్వాత 'కి' అనే అక్షరం పెన్సిల్ వ్రాత ఒకే మాదిరిగా లేదు. అది తర్వాత ఇకికించిన్దై యుండాలి. ఈ కేసు జూన్ 21 వ తేదీదాకా సకారణంగానే వాయిదా వేశారని జడ్జి తప్పుకున్నాడుగాని తర్వాత అంగీకరించలేదు.

[ఇక్కడ కేసుల డయిరి-వాయిదాలపర్చి సప్రూగారు విపరించారు.]

న్యా॥ వార్డ్సువర్తు: నాల్గునెలలయినా సమన్లు ఎందుకు ముట్టలేదు.

సర్ సప్రూ: రెండవ ముద్దాయిత్వ?

న్యా॥ వార్డ్సువర్తు: మొదటి ముద్దాయి కూడా దానితో తృప్తిపడ్డానన్న మాట.

సర్ సప్రూ: అల్లా అనటానికి లేదు ఆరునెలలు కేసు పేరేచోటుకు ట్రాన్సుఫర్ చేసినట్లు చేశాడుగాని వాస్తవానికి విచారణ ఇక్కడే ఉంది. ఇంతకాలం కేసు అనగా 8 మాసాలు వాయిదా పడుతూ వస్తూఉండటంవల్ల ఇందులో ఏదో 'ఆల్లరి' జరిగిందని పై అధికారివ్రాశాడు; గాని ఆ 'ఆల్లరి' ఎవరిదో ఉందో ఆ అల్లరి ఏమో చెప్పలేదు.

కేసు విచారణ జరుగుతోంది.

నిన్నమధ్యాహ్నం విచారణ

మదరాసు, మార్చి 13: సర్ తేజ్ బహదూరు శ్రీనివాసగారు, నిన్న సాయంకాలం స్వామినాథయ్యరు అపీలులో 2 వ ముద్దాయి నేర మంగీకరించుచు ఒడంగిన వాజ్మూలం విమర్శించుచు, స్వామినాథయ్యరు తన్నుగూర్చి శ్రద్ధవహించలేదనియు తనను చూచుటకే వెళ్లచేశాడనియు తెలిపెనని, ఈ అంగీకార మునకు ఎట్టి విలువలేదు. తన దుర్వ్యవస్థన సమర్థించుకొనుటకు ఏదో యొక సాకుచెప్పుటకు అట్లుచెప్పెను. తాను మంచివాడ ననియు తన యజమానియగు 1 వ ముద్దాయి తనను తప్పుదారి త్రొక్కించెననియు చెప్పజాలెననిరి.

2 వ ముద్దాయి వద్ద వాజ్మూలం గైకొన్న పిదప జగ్గారావను పోలీసు ఇన్ స్పెక్టరుని ప్రత్యేక సిబ్బందిని యీ కేసు పూర్తిగా నియమించి యుండిరి. వారు సాక్ష్యం సేకరించి 1944 జనవరిలో ప్రభుత్వంవారికి దాఖలు చేసిరి. వారా పని చేయుచుండగనే 1 వ ముద్దాయిచే మోసపోయినారనబడు వారిచే 11 ఫిర్యాదులు దాఖలు చేయించిరి. 1 వ ముద్దాయి డబ్బువసూలు చేసి తన పెట్టెలో ఇట్టుసున్నాడని తెలుపుట కాకేసులు కోర్టు వ్యవహారంకోసం తెప్పించిన మాటలు. ఈ ద్రవ్యం ట్రెజరీకి పోయిఉండవలసిందేనని 1 వ ముద్దాయి కూడ అంగీకరించియుండెను.

న్యా॥ వార్డ్సువర్తుగారు: ద్రవ్యం వసూలుచేసి తన పెట్టెలో పెట్టుకొనే ఆచారం ఉందని 1 వ ముద్దాయి అంగీకరించునా?

సప్రూ: అంగీకరింపడు. డబ్బు తన వద్దకు వస్తూవుండేదని, అది 2 వ ముద్దాయికిచ్చి ట్రెజరీకి పంపేవాడనని చెప్పుచున్నాడు.

సప్రూగారి రింకను యిట్లు వాదించిరి:

1 వ ముద్దాయి రెండో ముద్దాయితో కలసి కుట్రచేసిరని నేరం మోపబడెను. కుట్రకు యిద్దరి అంగీకారముండవలెను. వీరిద్దరి కంగీకారమున్నట్లు ప్రత్యక్ష సాక్ష్యంవల్ల గాని పరోక్ష సాక్ష్యంవల్ల కాని రుజువుకాలేదు. ప్రత్యక్షసాక్ష్యం ఏదీ లేదని సెషన్సుజడ్జి తెలిపెను. పరోక్షమగు సాక్ష్యం జరిగిన అంశాలకు విరుద్ధంగా నుండకూడదు. ప్రభుత్వద్రవ్యం అపహరించుటకు యిద్దరికి ఒకే దురుద్దేశముండెనని ప్రాసిక్యూషను వారు రుజువుచేయాలి. అవసరాన్నిబట్టి ముద్దాయిలిద్దరు ఎవరి వంతువారి వారు యిందుకై చేయవలసినంగీకరించిరని రుజువుకావలెను. సాక్ష్యాన్నిబట్టి యిది రుజువయితేనేతప్ప, యికర నేరాలెట్లున్నా, కుట్రనేరం మాత్రం 1 వ ముద్దాయిపై నిలవదు. అకడు అశ్రద్ధ చేసి 2 వ ముద్దాయికి సహాయపడెనని ప్రతిపక్షులు వాదింపవారు. పనిలో అశ్రద్ధ ఎంతయున్నా నేరస్థుడితో కుట్రచేయటంగీకరించెనన వీలులేదు. ఆరు తేదీ కడుసుప్రీం 1 వ ముద్దాయి అశ్రద్ధగ నుండెనని, అపుడు కొన్ని జాగ్రత్తగ లిఖితచేసిన 2 వ ముద్దాయి రుజువుచేశ బడుటపడేరవవచ్చును. కాని 1 వ ముద్దాయి లెక్కల తణిఖీలో జాగ్రత్త చూపలేదు గాన, ప్రభుత్వ ద్రవ్యం తీసుకొనే దురుద్దేశం 2-వ ముద్దాయి వలనే కలిగియుండి, అతనితో ఏకీభవించెనని అన పనిలేదు.

మంత్రివర్గ సమస్య

(1 వ పేజీ తరువాయి)

గ్రామపార్టీ సభ్యులజేజినిదువలకోసం ఆంధ్రోన చెయ్యడం అసెంబ్లీ సభ్యులందరికీ విధియని సిద్ధాంతగారు అన్నారు. ఆ మతం మీద ముస్లింలీగు మంత్రివర్గాన్ని హర్షించుటకు నిరాకరించారు.

ముస్లింలీగుపార్టీ నాయకుడైన టి. యం. సభ్యులుగారు చేదు సింధు గవర్నరుతో గంట సేపు మాట్లాడి సమగ్రమైన ముస్లిములీగు మంత్రిత్వము నేర్పాటుచేయుటకు గులాం హుసేన్‌గారికి గ్యారంటీగా తోడ్పడగలనని అన్నారు.

సరిహద్దు రాష్ట్రాలకు కొత్త మంత్రివర్గం

పెషావరు, మార్చి 12: సరిహద్దు రాష్ట్రాల ప్రధాన మంత్రియగు సర్దారు ఔరంగజేబుఖానుగారు రాజీనామా దాఖలు చేశారు. కాని, సరిహద్దురాష్ట్రాల గవర్నరు వారి రాజీనామాను ఇంకా స్వీకరించలేదు. పాతమంత్రివర్గము స్థానే కొత్త మంత్రివర్గమును యేర్పాటు చేసేవరకు, ఔరంగజేబు ఖానుగారున్నూ వారి సహచర మంత్రులున్నూ యథాప్రకారంగానే వ్యవహరిస్తూ ఉండవలెనని గవర్నరు కోరెను.

ఈలోగా కాంగ్రెసుపార్టీ నాయకుడు డా॥ ఖానుసాహెబుగారిని గవర్నరు నేటి సాయంకాలం పిలిపించి మాట్లాడెనుకొత్త మంత్రివర్గమును ఖానుసాహెబుగారు ఏర్పాటుచేయగలరా అని గవర్నరు ప్రశ్నించాడు. ఒకటిరెండు రోజులలో ఆలోచించి జవాబు చెప్పగలనని ఖానుసాహెబుగారు ప్రస్తుత్తర మిచ్చిరని నేడు ప్రభుత్వప్రకటన వెలువడెను. కాంగ్రెసుపార్టీ కేవు సాయంకాలం యీ విషయమై ఆలోచించుటకు సమావేశమగుచున్నది. కాంగ్రెసు అసెంబ్లీపార్టీ సమావేశం అయినతర్వాత మార్చి 14 తేదీని డా॥ ఖానుసాహెబుగారు గవర్నరును కలిసికొని మాట్లాడెనట.

న్యా॥ వార్డ్సువర్తు:—జరిమానాలు వసూలుచేసి జాయింటు మేజస్ట్రేటు ట్రెజరీలో కట్టలేదనుకుందాం. అపుడేమను కోవాలి?

సప్రూ:—ఆ విషయం నేపలుకుచర్చించలేదు. ఆనేకవిషయాలలో చిక్కు, అపుడు 1 వ ముద్దాయి గూర్చి తన అభిప్రాయం సరయినదో ప్రాసిక్యూషను అభిప్రాయం సరయినదో నిర్ణయించవచ్చును. జరిమానాలు వసూలయినాక, అవి ట్రెజరీలో కట్టిందీ మానింది 1 వ ముద్దాయికి తెలుపకుండా దాచియుంచబడెనని రుజువుచేయుటకనే కొంతశబ్దములు గలవు. 1 వ ముద్దాయి దిగువ ఉద్యోగులను నమ్ముకొనెను. 16 సంవత్సరాల ఉద్యోగుచేసి, ముందున్నతో వ్యాగాని కాకపడే 1 వ ముద్దాయి తనకు ప్రమాదం కలిగే తెలివితక్కువపని చేస్తాడా?

న్యా:—అది వేరేవిషయం. సాధారణంగా చేయవలసినపని చేసెనాలేదా అని తెలుసుకోవాలి.

సాధారణంగా జరిగే ఆచారంగూర్చి, వసూలుచేసే జరిమానాల ద్రవ్యం ఎట్లు ట్రెజరీకి పోయేది ముస్లిం మేజస్ట్రేటులు సాక్ష్యంలో తెలిపియుండిరని సప్రూగారనిరి. రూల్సు ఓలాగుండవచ్చును. అది అమలు జరుపునపుడు ఆచారం యింకోలా జరుగుచుండవచ్చు. రూలుప్రకారం జరుపక యింకోవిధంగా జరుగుచున్నంతమాత్రాన ప్రభుత్వ ద్రవ్యం దొంగిలింపనేరాకి పాత్రుడగునాయని యోచించాలి.

న్యా॥ వార్డ్సువర్తు:— వసూలయిన ద్రవ్యం ఏమయిందో తెలపగలరా?

సప్రూ:— 1 వ ముద్దాయి 342 నెన్నను ప్రకారం యిచ్చిన వాజ్మూలంలో ఆ విషయం స్పష్టంగా తెలిపియుండెను. తన మామూలువసరియస్కరవగ నుండుటయే గాక, యుద్ధం గిరిగూటుమీటు పని ఎక్కువగ నుండెనని తెలిపెను. అటినిలో తప్పే వుంటే అది అశ్రద్ధగాని విషయం తెలియక పోవడంగాని అయియుండును. అని చెప్పి, కుట్రలేదని చెప్పుటకు సెషన్సు జడ్జి తీర్పులోని భాగములను సప్రూగారు చదివిరి. అంతట జాటికి విచారణ ముగిసెను.

స్వామినాథయ్యరు, అచ్యుతరామయ్యగార్లు ముద్దాయి లిద్దరు కోర్టులో హాజరయి యుండిరి.

సర్ సప్రూ, వి. టి. రంగస్వామయ్యంగారు, సి. ఆర్. పట్టాభిరామను, కె. కిల్యాణసుందరం, సి. వి. నీలకంఠను, యస్. కోటీశ్వరరావు, ఆవుదయ్యగార్లు 1 వ ముద్దాయి తరపునను, పి. చంద్రారెడ్డి, పి. యస్. కృష్ణమాచారి 2 వ ముద్దాయి తరపునను వాదించుచున్నారు. వి. యల్. ఎతిరాజులు పబ్లిక ప్రాసిక్యూటరు, ఎ. యస్. సదాశివమూర్తి, ఆర్. సుబ్బారావు (గుం. గో. పబ్లిక ప్రాసిక్యూటరు) కె. వి. భాస్కరమూర్తిగార్లు ప్రభుత్వపు తరపున వాదించుచున్నారు.

లక్ష్మీకాంతం హత్య కేసు

ముద్దాయిలు నెపమునకు కమిటులు చేయబడిరి

మదరాసు, మార్చి 13: నేడు రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు కేసు విచారణ సాగించినపుడు 1 వ ముద్దాయి వకిలేటుకు డిఫెన్సుసాక్షు లెవరైనా కలరాయని మేజిస్ట్రేటు అడిగిన ప్రశ్నకు తన కెవరూ సాక్షులు లేరనీ, తాను నిరపరాధియనీ తనపై తప సాక్ష్యాధారం లేకుండా తన్ను పట్టుకొన్నారని చెప్పెను. వాగలింగం కూడా తాను లక్ష్మీకాంతానికి పాలు సప్లయి చేస్తూ ఉండినట్లును, తనకు లక్ష్మీకాంతానికి ఏలాటి వైమనస్యం లేకుండెననీ తన ఆధారం లేకయే తన్ను యీ కేసులో పోలీసులు పట్టుకున్నారనీ వాజ్మూలంలో చెప్పెను.

శ్రీ యం. కే త్యాగరాజ భాగవతకు తాను వాల్టాస్ తియేటరుకు వెళ్లలేదనీ, ఎవరితోనూ మాట్లాడలేదనీ లక్ష్మీకాంతానికి తనకు విరోధం లేదనీ, పాకులు తనపై యీర్ష్యవల్ల లేనిపోని సంగతులు పలికారని చెప్పెను.

కృష్ణన్ తాను నేరం చేయలేదని లక్ష్మీకాంతాన్ని హత్యచేయాలనే కుట్రలో తాను చేరలేదనీ యీ విషయమై ఎవరితోను మాట్లాడడంగాని సహాయ్యంగాని చేయలేదనీ అన్నాడు. నవంబరు 7 వ తేదీని తాను తియేటరులో కూడి మాట్లాడిన సంగతి నిజం, కాదనీ తాను నవంబరు 1 నుండి 18 వ తేదీవరకు మదరాసులోనే యుండలేదని నేరానికి తనకు సంబంధంలేదనికూడా కృష

రెండాకులు ఒక చిగురు - - -

ఉత్తమరకము తేయాకు కోయు విధానము "రెండాకులు, ఒక, చిగురు" ఇట్లు కోయుటవలన మీకు తేత ఆకు లభించును.

బ్రూక్ బ్రాండ్ కంపెనివారు తరచుగా తాజా తేయాకును తమ స్వంత అమ్మకము దార్ల ద్వారా వర్తకులకు బట్వాడా చేయుదురు. ఇట్లు చేయుటవలన మీకు "రెండాకులు, ఒక చిగురు" మాత్రమే లభించును. ఉత్తేజమైన వాసన యుండును.

భారతదేశమందలి ముఖ్య కేంద్రము లన్నిటిలో గల మా డిపోలనుండి మా అమ్మకముదార్లు తేయాకును తీసుకొందురు. మా ఫ్యాక్టరీలలో నుండి తాజా తేయాకు తిరిగి డిపోలలో నుంచబడును.

తాజాయైన, రుచికరమైన, పరిమళయుతమైన తేనీరు కావలెనన్న "డార్జిలింగ్ బ్లెండ్" ఉపయోగించుడు.



బ్రూక్ బాండ్

"రెండాకులు, ఒకచిగురు."



....దానితో, ముఖ్యమైన మందులు కొల్లలుగా వస్తున్న మరొక ఓడ సముద్రంపాలవుతుంది.

బెంగాలులోనేమి, అస్సాములోనేమి ఘోరంగా మలేరియా జాడ్యము వ్యాపించివుండవచ్చు; ప్రాణాలుతీసే ఈ వ్యాధి వేలకొలది ప్రజలకు తగిలివుండవచ్చు. ప్రత్యేకశ్రద్ధతో చెయ్యబడినఏర్పాటులప్రకారం ప్రాణరక్షణకు ఉపయుక్తమైన టన్నులకొలదిమందులు విదేశాలనుంచి వాయువేగంతో ఓడలోవస్తుంటాయి. కాని, ఈ నౌకపై టార్పెడోప్రయోగించబడుతుంది. అది సముద్రంలో మునిగిపోతుంది. 30, 40 మంది వీరనావికులు ప్రాణాలుకోల్పోతారు. వ్యాధిప్రబలిన ప్రాంతాలలో వేలకొలది స్త్రీపురుషులు మరణిస్తారు.

ఎవరో పైకి అన్నారు.

ఎవరో, బహుశా పెద్దతరహాపౌరుడు, రహస్యం కాస్తా పైకిఅనేస్తాడు. శత్రువులకు ఈ సమాచారం తెలిసిపోతుంది. వారు వెంటనే ఒక సబ్‌మెరైన్‌ను పంపి ఓడను ముంచివేస్తారు. అనాలోచితంగా పైకి తను అనేసి, ఆ వెంటనే, తను మరచిపోయిన మాటవల్ల ఇంత జరుగుతుంది.

ఘోరవినష్టులు జల్లాగే జరుగుతాయి. రొంచెంగా చెబుదామని అనుకోవద్దు. అసలు ఏదీ అనవద్దు. శత్రువులకు ఇటువంటివి చాలాలు తెలియకుండా చెయ్యండి. ముఖ్యంగా ఉత్తరాలలోను, టెలిఫోను సంభాషణలలోను జాగ్రత్త. శత్రువులు ఎప్పుడూ వీటికోసం ప్రాకులాడుతుంటారు. వారి ఆయువాలు: మీ చిత్తుకాగితాలబుట్ట, రహస్యంగా టెలిఫోను తీగలకు వారు అమర్చి వినే యంత్రాలున్నూ.

ముఖ్యంగా మీరు ఓడల్నిగాని, యుద్ధసారనాలనుగాని, సైనికులచర్మాన్నిగాని, యుద్ధకర్మాగారాల్ని గాని చూచినప్పుడు, వాటినిగురించి మాట్లాడే సందర్భంలో జాగ్రత్తగా వుండండి.

ప్రజల ప్రాణరక్షణకు, సివిల్ సప్లయిలు తద్రంగారావాలని మీరు కోరితే--వాటినిగురించి ఏమీ మాట్లాడకండి.

దేశీయ యుద్ధరంగంవారి ప్రకటన

AAA 1323 TG

మీరుమాత్రం కాదనిరూఢిచేసుకోండి

శ్రీ॥ శే. కే. యస్. గుప్తా సంస్మరణ దినం

దేశభక్త వెంకటప్పయ్య ప్రభృతుల విజ్ఞాపన

గుంటూరు, మార్చి 12: ఢిల్లీ ఆసెంబ్లీ సభలో యిటీవల ఆకస్మికంగా కాలధర్మము నొందిన శ్రీ॥ శే॥ కే. యస్. గుప్తాగారి సంస్మరణార్థంగా మార్చి 14 తేదీన అన్ని ఊళ్లలోను హర్తాళ్లుచేసి బహిరంగ సభలను జరుపవలెనని కోరుచు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారును, యస్. వి. యల్. నరసింహారావు పంతులుగారును, వి. వి. పున్నయ్యగారును, మాచెర్ల పున్నయ్యగారు ఆంధ్రుల కందరికి విజ్ఞాపించుచున్నారు.

వినిధనంస్థల సానుభూతి

విజయనగరం, మార్చి 7: విశాఖపట్టణంజిల్లా విద్యార్థిసంఘం కార్యనిర్వాహక వర్గం శ్రీ మహీధర సోమేశ్వరశర్మగారి అధ్యక్షతన సమావేశమైంది. కొల్లూరి సూర్యనారాయణగుప్తగారి అకాలమరణానికి తమ సంతాపాన్ని తెలుపుతూ, వారు ఏ ఆశయానికై తుదిదాకా పోరాడుతూ ప్రాణాలు అర్పించారో ఆ ఆశయాలను నెరవేర్చుటకు ప్రతిజ్ఞతీసుకొని వారికుటుంబానికి తమ సానుభూతిని తెలిబుచ్చారు.

రాజా పెద్దసుబ్బారాయుడుగారు

నంద్యాలనుంచి శ్రీ రాజా పెద్దసుబ్బారాయుడు చెట్టిగారు ఇలా తెలుపుతున్నారు: శ్రీ కె. యస్. గుప్తగారుహఠాత్తుగా మరణించిననార్తవిని దేశమంతా గగ్గోలుపడింది. ఆయన కాంగ్రెసుకు అండగా ఉండటమే కాక, ఆర్యవైశ్యసంఘానికికూడా ఆసరాగా ఉండేవారు. ఆయన మృతికి శోకించనివారు ఉండరు. గుప్తగారి ఆత్మకు శాంతికలుగుగాక.

తెనాలి క్లబ్ సానుభూతి

తెనాలి, మార్చి 7: తెనాలి నేషనల్ క్లబ్బులో తెనాలి పట్టణకాంగ్రెసుసమితి కార్యవర్గ సమావేశం మొహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్‌గారి అధ్యక్షతను సమావేశం అయింది. కే. ఎస్. గుప్తాగారి అకస్మాన్మరణానికి చింతిస్తూ వారికుటుంబానికి సానుభూతి తెలిపినారు. ప్రస్తుతనిర్మాణకార్యక్రమ వ్యవహారం అంతా ఉపసంఘాలు లేకుండా కార్యనిర్వాహకవర్గం వారే నిర్వహించాలనీ, గుంటూరుజిల్లా కాంగ్రెసు ఎసెంబ్లీవారు తెనాలిపట్టణానికి కోటాగా నిర్ణయించిన రు 5000 లు, ఆదనంగా పట్టణకాంగ్రెసునిధికి రు 1000 లూ వసూలుచేయుటానికి ఆర్థిక ఉపసంఘాన్ని నియమిస్తూనూ తీర్మానించారు.

శ్రీ గుప్తగారి మరణంవల ఆంధ్రదేశము, ముఖ్యంగా విశాఖజిల్లా గొప్ప ప్రజానాయకుని కోల్పోయినదని కె. సత్యనారాయణగారు ఇలా వ్రాస్తున్నారు. సర్వోన్నతమాటంగా ప్రతికక్షుణ్ణు ఎదిరించే ధీరుణ్ణి కేంద్ర శాసనసభ పోగొట్టుకుంది. విశాఖపట్నం కరువు నివారణలో మునిగి పని ప్రారంభించి యువకులను ఉత్తేజపరిచారు.

ఆంధ్ర వాణిజ్య సంఘ సమిష్టి కార్యదర్శి సి. అదిశేషుగారు కె. ఎస్. గుప్తగారి మరణమునకు విచారం తెల్పుచు, వారు అనువంగల దేశసేవకులనియు, ఆంధ్రజాతికి వన్నెతెచ్చినవారనీయు వారి కుటుంబానికి సానుభూతి తెల్పుచు ప్రకటన గావించిరి.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఇలా వ్రాస్తున్నారు:

కొల్లూరి సూర్యనారాయణగుప్తగారి అకాల అకస్మిక మరణవార్త వినవలసి వచ్చింది. దురదృష్టం. ఆయన సంస్కారి. వైశ్య సంఘములో పునర్వివాహాలు హెచ్చుగా జరుగుటకు ముఖ్య కారకుడు. ఎసెంబ్లీ బడ్జెటు చర్చలో ఆయన ఏ విశాఖజిల్లా కరువు కాటకాలను గూర్చి కంట నీరు నించుచు ప్రాణాలర్పించెనో ఆ కరువు కాటకాలు మాన్పుటం ఆంధ్రుల ప్రథమ కర్తవ్యమని మనవి చేయుచున్నాను.

రాజమండ్రిలోను, ఆదవానిలోను, పాలకొల్లు, కాకినాడ, బెజవాడ, నెల్లూరు నగరాలలోను. జరిగిన సభలలో శ్రీ గుప్తగారి మృతికి సానుభూతి తీర్మానాలు కావించారు.

విశాఖపట్నంలో చెరుకువాడ నరసింహంగారి అధ్యక్షతన 8 తేదీన జరిగిన పౌరసభలో సభాధ్యక్షులును, దిగుమర్తి రామస్వామి, దిగుమర్తి జానకిబాయమ్మ మున్నగు పురప్రముఖులు శ్రీ॥ శే॥ కె. యస్. గుప్తగారిని గురించి ఉపన్యసించారు.

గుప్తగారి పేరు చిరస్థాయిగా ఉండులాగున ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఎంతో మొత్తం ఏర్పాటు చేయవలెనని చె. నరసింహంగారు సూచించారు. గుప్తగారి స్మృత్యర్థం ఉపసంఘ మేర్పాటు చేయుటకు సభవారు సమావేశకర్తలను నియమించారు.

దేశసేవా దీక్షలో మీరశయన మందిన శ్రీ గుప్తగారి మృతికి పరితపిస్తూ సభవారు వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

కె. యస్. గుప్త మానివారణ సంఘము స్థాపించి ఎలాగైనా ప్రోనుచేయుటకు

శ్రీ॥ శే॥ కుప్పావిశ్వపతిశాస్త్రిగారు

తెనాలిలో ఆకస్మిక మరణం

ఆంధ్రదేశమందు సుప్రసిద్ధ పంచాంగకర్తలగు బ్రహ్మశ్రీ కుప్పావిశ్వపతిశాస్త్రిగారు 11-3-45 నాటి రాత్రి 2 గంటలకు పరలోకగతులైరని తెలుపుట కెంతయు చింతిల్లుచున్నాము. వీరికి వేదాంగములందు. సంపూర్ణ పాండిత్యమును సంపాదించి, జగద్గురువుల చేతను, జమీందారుల చేతను గౌరవింపబడిన బ్రహ్మశ్రీ కుప్పానాగేశ్వరశాస్త్రిగారి ద్వితీయ పుత్రులు వీరు. వీరి కనేక మంది సంతానము కలిగి గూడ వళించినందున, స్వగ్రామమగు ఏలూరును వీడి, తీర్థయాత్రాదులను సలుపుచూ, వీరి 49 వ సంవత్సరములో, తెనాలిలో బంధు గృహమున ప్రాణములను త్యజించిరి - వీరి ఆత్మకు భగవంతుడు శాంతిని కలుగజేయుగాక.

అ. భా. కిసాన్‌సభ అధ్యక్షు ఎన్నికలు

అభ్యర్థుల నామినేషన్లు

బొంబాయి, మార్చి 4: అఖిల భారత కిసాన్ మహాసభ 9 వ వార్షికసభకు అధ్యక్షత వహించేందుకు ముజఫర్ అహ్మద్, జదునందనశర్మ, అబ్దుల్లా రసూల్ గాగ్లపేట నామినేషన్లు వచ్చాయని అ. భా. కిసాన్‌సభ కేంద్ర కార్యాలయంవారు ప్రకటించారు.

రసూల్‌గారు పోటీనుంచీ విరమించుకొన్నారు.

స్వామిసహజానంద చర్య: కిసాన్ కౌన్సిల్ నిర్ణయం

కలకత్తా, మార్చి 10: కిసాన్ సభ కేంద్ర కార్యవర్గం ఈ నాడు అవసర సమాజేశాన్ని జరిపి స్వామి సహజానంద సరస్వతి గారు తీసుకొన్న డిసిప్లినరీ చర్య అక్రమమైనదనీ, అధికార రహితమైనదనీ తీర్మానించారు. దీపారరాష్ట్రీ ప్రముఖ కిసాన్ నాయకుడు పండిట్ కార్యానంద్ శర్మగారు అధ్యక్షత వహించారు. డిసిప్లినరీ చర్య తీసుకోడానికి ఒక్క కేంద్ర కార్యవర్గానికి మాత్రమే అధికారం వుందట. కిసాన్‌సభ ప్రజాస్వామ్యనిబంధనలకుస్వామి సహజానంద సరస్వతి గారు కట్టుబడి వుండాలనీ, వారు రానున్న వార్షిక సమావేశానికి హాజరు కావాలనీ కూడా తీర్మానించారు.

మాడెలీన్ కారోల్ సినిమా

వృత్తిని వదులుకొన్నది

న్యూయార్క్, మార్చి 10: ప్రఖ్యాత హాలీవుడ్ సినిమానటి మాడెలీన్ కారోల్ లోగడ హాలీవుడ్‌ను వదిలిపెట్టి యుద్ధబాధితులకు సేవచేసేందుకు రెడ్‌క్రాస్ సంఘంలో చేరింది ఈమె ఇప్పుడు తాను సినిమా వృత్తికి స్వస్తిచెప్పినట్లుపారిస్‌నుంచి ప్రకటించింది. 200 మంది పసిబిడ్డలకు పెంచి పెద్దచేసే పనిని ఆమెపైన వేసుకొంది. ఈమె ఇటలీలోనూ, ఆల్జీర్స్‌లోనూ 14 మాసాలు యుద్ధ బాధితులకు సేవచేసి, పారిస్ చేరింది.

చింతకుంట

ప్రొద్దుటూరుతాలూకా చింతకుంట గ్రామంలో మార్చి 1 న శ్రమాదవశాన ఒక కల్లు నిప్పంటుకొన్నది. రివ్వున వీచే గాలి సాయంకాలం మంటలు వ్యాపించి 40 పూరి ఇండ్లు, 18 గడ్డివాములు పూర్తిగా తగులబడినవి. ఇళ్లలోని సామాన దగ్ధమైనవి - నగదు రొక్కము, వస్త్రములు, ధాన్యము దగ్ధమైనవి. 500 మందికి నిలిచే నీడ తినేతిండి లేక చేరువ గ్రామాలవారు ఆదుకున్నారు. మొత్తం 25 వేల రూపాయల నష్టం కలిగిఉంటుంది.

పత్తికొండ

మార్చి 2 మొదలు 11 తేదీ వరకు కర్నూలుజిల్లా పత్తికొండలో 10 మందికి కలరాసోకి 6 గురు మరణించారు.

16 వ తేదీ కృష్ణాజిల్లా కాంగ్రెసు ఎసెంబ్లీ కార్యవర్గం గుడివాడతాలూకా కొమరవోలులో సమావేశ మగును.

సంపాదకలేఖలు:

నిరువేదల మొర

అయ్యా, స్వామీ (కర్నూలు జిల్లా) గ్రామం జనాభా 6000 దోను జనాభాతో ఇంచుమించు పరిసమానము. కాని దోనకు 1000 మూటలు బియ్యం మంజూరుచేసి ప్యాపలికి 200మాత్రమే మంజూరుచేసినట్లు తెలుస్తున్నది. కో ఆపరేటివ్ స్టోర్సు మెంబర్లకే సప్లయి చేస్తున్నారు. జబ్బుపడిన వారికి॥ బాలింతలకు బియ్యం దొరకక కొర్రన్నము తినమన్నారు. విరేచనములతో బాధపడి మరీ జబ్బుపడుచున్నారు. ప్యాపలి. పి. బి. తిరుమలనాయుడు.

నెల్లూరు దక్కిన్ హైస్కూలు త్రికవారు జరిపిన సభలో ఏర్పాటు చేశారు.

నౌపడ, మార్చి 10: ఉత్తరశాఖలో పనిచేస్తున్న సర్వింజీనూ హైస్కూలుహాయక సంఘంవారు నిన్న సమావేశమై శ్రీ కె. యస్. గుప్తగారి మృతికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

ప్రకటన

నేను 9-వ తేది రాత్రి మద్రాసునుంచి, బొంబాయి మేలుకో ప్రయాణము చేయుచుండగ, నాయొక్క టాయిలెట్ సెట్ లెదర్ సూటుకేసు పోగొట్టుకొని పోయినది. అందులో పగిడి వీరణ్ణ, M. సుబ్బాయుడు పేరట వ్రాయబడిన జవుళి బిల్లులు, డి 5 పట్టు జడకుచ్చులు, ఒక సాయిబాబా విగ్రహం, ఒక సరస్వతి విగ్రహము, కంటి అద్దములు, యున్నవి. వీటిని కప్పగించినవారికి రు 30/- బహుమతి యొసంగబడును.

నంద్యాల, 10-3-45 } పగిడి వీరణ్ణ, అండ్ మదియం సుబ్బాయుడు.

సాటిలేనివి

బిళ్లలు చేయు మెషిను

5/16", 3/8", 7/16", డయామీటర్సు ½ గ్రెయిన్ మొదలు 14 గ్రెయినుల బిళ్లలకు.

గవర్నరుగారి సర్జన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు గార్లచే కొనియాడబడినది.

ఇది నికిల్‌తో బాగా ఫినిష్‌చేయబడినది సుమారు 30 తులముల బరువు. యిత్తడితో చేయబడినది. చాలకాలము పనిచేయు మెషిన్. ఆస్పిరిన్, క్వినైన్ మాదిరి బిళ్లలను కోరిన సందములో యే రకము పౌడర్, లేక పేస్టునుండియైనను (సిరా, పంచదార, మందులు వగైరా) గంటకు 800 మొదలు 400 వరకు బిళ్లలను చేయును. కేటలాగులేదు. ఖరీదు రు. 15/- పోస్టేజి రు. 1/- ఈ సెలాఖరువరకు. తరువాత రు 20/-లు.

THE TABLET MACHINE WORKS,
68, Kayasthan Road, Cawnpore. U. P.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan (G. I. P. Rly.)

ఘనసారచందిని

కళలు, ఆంటు, గనేరియాకు వజ్రాయుధం - అనుపాన చందిని సహా రూ.2—8—0.
పి. శి. ఏ. అండ్ కో., పెరిదేపి, నెల్లూరుజిల్లా.

జాగ్రత్త!

దగ్గు, శైత్యములను నేడు అశ్రద్ధచేసిన రేపు అవి చాలా బాధపెట్టును. తరుచుగా అవి న్యూమోనియా, ప్లూరిసీ, ఉబ్బసము, క్షయ మొదలగు వ్యాధులకు సూచనలు. దగ్గు, శైత్యముకాకుండ ముందుగా జాగ్రత్తగా నుండుడు. అవి వచ్చినపుడు అశ్రద్ధచేయరాదు. మంచిమందును తీసుకొనుడు.

కాసబిన్

దగ్గు, శైత్యములకు శ్రేష్ఠమైన మందు.

శాస్త్రయుక్తముగా తయారుచేయబడినది.

BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY.
మద్రాసు ఏజంట్లు:
యస్. దేశాయిగౌండర్ & కో,
41, బందరుపీఠి, మద్రాసు.

BALANCE AND THE BALANCE WHEEL

బ్యాలెన్సు బరువు, హెయిర్ స్ప్రింగుబలము, 'టైము' సరిగా మూటకు సరియైన రేషియోలో వుండవలెను. 'వెస్టెండు' గడియారములలో. బరువులోను పరీక్షలోను యెంతో శ్రద్ధవహించవలసిన, యీ ముఖ్య భాగములు, ప్రపంచములో నిపుణులైన గడియారపు పనివారిచే తయారుచేయబడియున్నవి.

'వెస్టెండ్' గడియారాలు మొదటి నుండి చివరవరకుమిక్కిలి ఆధునికమైన పద్ధతులలో నిర్మింపబడును. వాడబడు పరికరములు శ్రేష్ఠమైనవి. గొప్ప పనితనమునకు గ్యారంటీ యివ్వబడును. అందువల్లనే 'వెస్టెండ్' గడియారము నమ్మకముగా చిరకాలము పనిచేయు గడియారము.



ఇటీవలి పేపరు కంట్రోలు ఆర్డరు వల్ల, క్యాటలాగు పంప వీలులేదని తెలుపుటకు చింతిల్లుచున్నాము.



రవాణాలు సరిగా లేనందున, ప్రకటించినరకాలన్ని సప్లయి చేయలేకపోవచ్చును. మాస్టాకులో సరుకువున్నంతవరకు ఆర్డర్లు నిర్వహింపబడును.

WEST END WATCH Co

BOMBAY CALCUTTA

మద్రాసు కార్పొరేషన్

నోటిఫికేషన్

మద్రాసు కార్పొరేషనులో ప్రత్యేకముగా రిజర్వుచేసిన రెండు కార్మిక స్థానముల యెన్నికలను జరుపుటకు గల రూల్సుయొక్క 1 వ రూలు క్రిందనున్ను, 1983 సం॥ ఆగస్టు 11-వ తేదీ ఫోర్టుసెంట్ జార్జిగెజటులో 420-422 పుటలలో ప్రకటించబడిన నోటిఫికేషను 878 నెంబరు. దరిమిలా సవరణ ననుసరించిన్నీ యిందుమూలమున తెలియపరచున దేమనగా, కార్మికులకు నాన్ యూనియన్ కాన్‌స్టిట్యూయన్సీ, కార్మిక యెలెక్టరేటుకు ఒక కౌన్సిలర్ యెన్నిక, 1945 ఏప్రిల్ 20-వ తేది శుక్రవారము వుదయము 7 గం॥ మొదలు సా॥ 6 గం॥ల వరకు (మ॥ 12 గం॥ నుండి 1 గం॥ వరకు మధ్య విరామముతో) దిగువ తెలిపిన ప్రదేశములందు జరుపబడి, యెన్నికదారుల నోట్లు తీసికొనబడును.

పోలింగుయేరియా మ్యునిసిపల్ డివిజనులు		యెన్నిక స్థలము
1.	1 to 5	కార్పొరేషన్ బాలుర పాఠశాల, సూర్యనారాయణచెట్టి వీధి, కల్యాణపురం.
2.	6 & 7	కార్పొరేషన్ మహమ్మదీయ బాలుర పాఠశాల, అంగప్ప నాయక్ వీధి.
3.	8 to 12	కార్పొరేషన్ బాలుర పాఠశాల, మలయప్పన్ వీధి.
4.	13 to 16	కార్పొరేషన్ బాలుర పాఠశాల, అమ్మెన్ కోయిల్ వీధి, కొండితోప్.
5	17 to 22	కార్పొరేషన్ బాలుర పాఠశాల, స్ట్రాహన్సరోడు.
6	23 to 30	కార్పొరేషను బాలుర పాఠశాల, పూనమల్లి హైరోడు.
7.	31	కార్పొరేషను బాలుర పాఠశాల, వల్లభ అగ్రహారం.
8.	32 to 40	కార్పొరేషన్ బాలుర పాఠశాల, అమ్మియప్ప మొదలివీధి.

కార్మికులకు ప్రత్యేకముగా రిజర్వుచేయబడిన స్థానమునకు అభ్యర్థుల నామినేషను లన్నియును దిగువ ఫారములో వుండి నియోజకవర్గములోని కనీసము యిద్దరు యెన్నికదారులచే సంతకము చేయబడవలయును. సదరు ఫారమునకు అడుగున నున్న డిక్లరేషనును అభ్యర్థి సంతకముచేయవలెను. సదరు ఫారము డిక్లరేషను యీ రీతిగా పూర్తిచేసి, అభ్యర్థి స్వయముగా గాని, లేక నామినేషను కొరకితము మీద సంతకముచేసిన యిద్దరు యెన్నికదారులు గాని మద్రాసు కార్పొరేషను కమీషనరు గారికి, రిపనుభవనములలో వారి ఆఫీసునందు, 1945 మార్చి 19, 20 తేదీల యందు వుదయము 11 గం॥ నుంచి 1 గంట వరకు, పైన తెలిపిన రెండు తేదీలలో యేనాడయినను, ఆటులైనను 1945 మార్చి 20-వ తేది మంగళవారము మ॥ 1 గంటకు దాటకుండాను దాఖలు చేయవలెను.

సదరు నామినేషను పేపరును దాఖలు చేసుకొనేటప్పుడు గాని ముందుగా గాని సదరు అభ్యర్థి నిమ్నజాతి సభ్యుడైనచో యిరవై అయిదు రూపాయల మొత్తమును, లేక అజాతి సభ్యుడు కానియెడల యేబదిరూపాయలును, డబ్బురూపేణా గాని లేక ఆరోజున మార్కెటు రేటును బట్టి ఆ మొత్తానికి సరిసమానమైన ప్రభుత్వ ప్రామిసరీనోట్లను గాని కమీషనరు వారికద్దను అభ్యర్థి డిపాజిటు చేయవలెను. లేక చేయించవలెను. అటువంటి డిపాజిటు చేయబడని యెడల అభ్యర్థి సక్రమముగా నామినేటు కాబడినట్లు పరిగణింపబడదు.

మద్రాసు కార్పొరేషన్

నాన్ యూనియన్ లేబర్ కాన్‌స్టిట్యూయన్సీ, లేబర్ యెలక్టరేటుకు, 1945 ఏప్రిల్ 20-వ తేదీ జరుపబడు యెన్నిక.

ఈ దిగువ సంతకముచేసిన మేము పైన తెలిపిన నియోజకవర్గము యొక్క అర్హత గల యెన్నికదారులము కాబట్టి పైన తెలిపిన యెన్నికకు దిగువ వ్యక్తిని అభ్యర్థిగా నామినేటు చేయుచున్నాము.

పూర్తిపేరు	తల్లిదండ్రులు, భర్త లేక కుటుంబ పెద్దయొక్క పేరు	నివాసము	వృత్తి

తేది సంతకము.

దిగువ సంతకముచేసిన నేను, నాకు తెలిసినంతవరకు యెన్నికకు అర్హుడను. మరిన్నీ సదరు యెన్నికకు అభ్యర్థిగా నిల్చుటకు సంసిద్ధుడను.

తేది సంతకము.

మద్రాసు కార్పొరేషను, మద్రాసు, 10-3-45. } (సం.) జే. పి. ఎల్. మేనాయ్, కమీషనరు.

వివాహము

చి॥ స్వరాజ్య వేంకట సత్యనారాయణ — చి॥ సౌ॥ సోమసుందరమ్మ

రామేశ్వరములో 3-3-45 తేది జరిగిన వివాహ నూతన వధూవరులు.

సరస్వతీ టాకీస్ అండ్ ధనాని విద్యుత్తు మేనేజింగు డైరెక్టరు, సరస్వతీ బుక్‌డిపో ప్రొప్రయిటరు అగు గుడిహారు సుబ్బారావుగారి పుత్రుడు. కోడలు. పరిహాసపేలు కలుగుచున్నదన్నను నిరాకరించి కట్నము యేమీలేకుండా చేసుకున్నవారు. పంచెల పరిసన్మానమునకు మూడువేలు ఖర్చుపెట్టి అతి వైభవముగా జరిపిరి.

కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు-లేని గర్వ నేడు మీయింటిలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.

లక్ష్మమ్మ:—కొంపదీసి ఏమంటారా! మొన్న మా ఇంటికాయన చెన్నపట్నం వెళ్లారుగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిదగ్గిర కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంతే అంతే!

సరస్వతి:—ఆ అడ్రసు నాకుకూడ చెప్పుడు కొన్నింపుకుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

భారత విమాన దళపు శక్తి. ఈ అద్భుత శక్తియే భారత విమాన దళము ఇప్పుడు వున్నంత ఉత్తమముగా నుండుటకు కారణము. ప్రపంచములోని రాజ్యములకు కొత్త ఎల్లలు వచ్చుచున్న ఈ చరిత్ర ప్రసిద్ధగల రోజులందు విమాన బలముబట్టి గెల్చువారికి, ఓడిపోవువారికి తేడాయుండును. భారత విమానబలము మిత్రరాజ్య విమాన దళములతో కలిసి జపానువారికి తన సాహసమును చూపుచున్నది. తనకు యివ్వబడు ఉత్తమ శిక్షణవల్లనే ఆకాశమున అధిక శక్తి సంపాదించగల్గినదని జపానువారికి చూపుచున్నది.

యుద్ధానంతరము ఉద్యోగమును గురించికూడ ఆలోచించుటకు ఇదే సమయము!

* భారత విమాన దళములో యివ్వబడు శిక్షణ, అందులో కలుగు అనుభవము, యుద్ధానంతరము పౌరజీవితములో మంచి ఉద్యోగమును సంపాదించుకొనుటకు అర్హతనిచ్చునని

* తమ కంట్రోలులో యున్న అనేక శాఖలలో యుద్యోగములందు ఖాళీ వచ్చినచో యుద్ధము ముగియువరకు వాటిని అటులనే యుంచుటకు ప్రభుత్వము గ్యారంటీ యిచ్చినది. సైన్యములలో పనిచేసివచ్చినవారు వీటియందు నియమించబడుదురు.

* ప్రభుత్వపు ధనముతో కొన్ని వృత్తులలో, ఉద్యోగములలో కొందరు సైనికులకు శిక్షణ యిచ్చు నిమిత్తము ప్లానులు తయారు చెయ్యబడుచున్నవి.

* యూనివర్సిటీ విద్యార్థులయినచో, యుద్ధానంతరము తమ విద్యను సాగించుకొనుటకు సౌకర్యములు యేర్పాటు చెయ్యబడెను. సరియైన వివరములను మీ యూనివర్సిటీ అధికారులవద్దనుంచి తెలుసుకొనవచ్చును.

ఈ కూపనును చింపుము. దానిని మీరు సమీపమున యున్న జి. డి. (సైమానికులు) రిక్రూటింగు ఆఫీసరుకు పోస్టులో పంపుము. ఆయన మీకు దరఖాస్తు కాగితమును పంపును. అందు వరతులను, భారత విమాన దళములో సైమానికులుగా పని చేయుటకు నిబంధనలును యుండును.

పేరు _____

అడ్రసు _____

_____

_____

భారత విమాన దళమునకు కావలసినవారు.

మంచి ఆరోగ్యము కలిగి, దృష్టిదోషము, చెవుడు లేకుండ. 17½-28 మధ్య వయస్సు గలవారు కావలెను. వారు విమానములో పెళ్ళగల శ్రమను ఆగగలిగి యుండవలెను. ఇంగ్లీషును వ్రాయుట, చదువుట తెలిసియుండి, మొత్తముమీద మంచి విద్య యుండవలెను.

మీ కూపనును దగ్గరలోని జి. డి. ఆర్. ఓ. కు పంపుడు.

ఐ. ఏ. ఎఫ్. జి. డి. (సైలట్సు) రెక్రూటింగు ఆఫీసరు,
ఫ్లయింగ్ లైన్స్, మౌంట్‌రోడ్, మదరాసు.

1529 TG

మదరాసు రేడియో

మార్చి 15 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30 సి. కృష్ణవేణి. ఉ॥ 9-0 సాహిత్యసమ్మేళనం. మ॥ 1-0 యం. సూర్యనారాయణమూర్తి భాగవతర్. మ॥ 2-10 మహిళల ఉగాది. 2-35 బొమ్మరిల్లు - పిల్లల ఉగాది. మ॥ 3-0 నాటకవేదిక. సా॥ 4-30; సా॥ 5-30 టి. యస్. వి. వెంకటనారాయణవార్యులు (వీణ) సా॥ 6-50 భామకలాపము (వేదాంతం రాఘవయ్య పార్టీ) రా॥ 8-0 బెజవాడ రాజరత్నం. 8-30 ఉషాస్వాని రా॥ 10-0 స్వర్గసీమ (టాకీనాటకం)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30-తెలుగులో వార్తలు. 7-45 శత్రుప్రచార పరిశీలన (యస్. జి. ఆచార్య)

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 కే. గౌరిఅమ్మాళ్ (వీణగాత్రం) సా॥ 6-0 వి. అర్. రామానుజం. రా॥ 8-0 టి. కే. పాన్నయ్యపిళ్లై. రా॥ 10-0 రికార్డులు.

ఉగాది కార్యక్రమములు

నవోదయము

ఉగాది కార్యక్రమములు నవోదయ గీతాంజలితో ప్రారంభమగును తాయి రచన - రజని, అబ్బూరి రామకృష్ణారావుగారు, నింజయారి అనసూయాదేవి, సీతాదేవి గారలు పాడతారు ఉదయం 7-30 నుంచి 7-40 వరకు.

నాటికా గీతములు

కడచిన సంవత్సరము బ్రాడ్‌కాస్టు అయిన రేడియో నాటికలలో శ్రోతల అభిమానము చూరగొన్న గీతములు

సాహిత్య సమ్మేళనము

ప్రజాసాహిత్యపు వ్రాతకొత్తలను గురించి - ఆంధ్రదేశపు సాహిత్యంలో పేరెన్నికగన్న రచయితలు, సాహితీ పరులు చర్చిస్తారు.

ఈ కార్యక్రమము కళాప్రపూర్ణ, శతావధాని శ్రీ చెల్లపిళ్ల వెంకటశాస్త్రిగారి సూత్రధార సందేశముతో ప్రారంభిస్తుంది ఉదయం 9 గంటలనుంచి 10 గంటల వరకు.

మహిళల ఉగాది

శ్రీమతి జి. దుర్గాబాయమ్మగారి ఆధ్వర్యమున "దేశాభ్యుదయానికి మహిళల కర్తవ్యం" గురించి చర్చ జరుపబడుతుంది. మధ్యాహ్నం 2-10 నిమిషాలనుంచి.

బొమ్మరిల్లు

సంవత్సరాదికి పిల్లలకు ప్రత్యేక కార్యక్రమము శ్రీమతి వ్యాపతి కామేశ్వరమ్మగారు నిర్వహిస్తారు.

మధ్యాహ్నం 2-35 నిమిషా నుంచి 3-10 వరకు.

నాటకవేదిక

గయోపాఖ్యానమునందు ప్రదర్శించు రంగములలో. చెల్లపిళ్లండి సుబ్బారావుగారు, పారుపల్లి సత్యనారాయణగారు కృష్ణార్జున పాత్రలు నిర్వహిస్తారు.

ప్రహ్లాదనాటకమునుంచి శ్రీ బళ్లారి రాఘవాచార్యులుగారు సమర్పించు ఒక రంగము.

కన్యాశుల్కమునుంచి లుబ్ధావధాన్ల పెళ్లిఘట్టము. శ్రీమతి పువ్వాడ మధురవాణి, డాక్టరు గోవిందరాజుల వెంకటసుబ్బారావుగారు రామప్పంతులు, కొండముది గోపాలరాయశర్మగారు కరటకశాస్త్రి, పాణుసపాటి వెంకటప్రేమరాజుగారు లుబ్ధావధాన్లు.

మధ్యాహ్నం 3-0 గంటలనుంచి 4-0 గంటలదాక.

కూచిపూడి నృత్యనాటిక

వేదాంత రాఘవయ్యగారు సమర్పించు భామకలాపము. సాయంకాలము 6-50 నుంచి 7-30 వరకు.

సంగీత నాటిక

నవయుగారంభాన్ని సూచించే సాంకేతికేతివృత్తము, ఉపన్యాసీ నాటికా కథాంశము, రచన-మల్లవరపు విశ్వేశ్వరరావుగారు.

సంగీతము - శ్యామసుందరుల వాద్యగోష్ఠి.

రాత్రి 8-30 నుంచి, 9-0 వరకు.

శబ్దచిత్రము

సర్గసీమ-బి. ఎస్. రెడ్డిగారు సమర్పించు రేడియో సంక్షిప్త రూపకం. రాత్రి 10 గంటల నుంచి 11 గం. వరకు.

సంగీతము

ఉదయం 8.30 గం. కు శ్రీమతి సి. కృష్ణవేణిగారు వాద్యగోష్ఠితో సమాపాడతారు. రాత్రి 8 గంటలనుంచి 8-30 గం. వరకు శ్రీమతి బెజవాడ రాజరత్నంగారి పాట. పక్కవాద్యములు మద్రాసు హెచ్. ఎమ్. వి. స్టూడియో వాద్యగోష్ఠి. మధ్యాహ్నం 1 గం. నుంచి 1-30 గం. వరకు తరంగములు, అష్టపదులు, గాయకులు మునుమూరి సూర్యనారాయణ భాగవతార్‌గారు. టి. ఎన్. సి. వెంకట నారాయణాచార్యులుగారి వీణావాద్యం, సాయంత్రం 4-30 గం. నుంచి 5 గం. వరకును, 5-30 గం. నుంచి 6 గం. వరకు.

అన్ని మతాలకు ఒకే దేవుడు

మహమ్మదు జన్మదినోత్సవంలో శ్రీ రామమూర్తిగారి ఉపన్యాసం

మదరాసు, మార్చి 13: క్రిసెంటు సంఘంవారి మహమ్మదు ప్రవక్త జన్మదినోత్సవంలో శ్రీ ఎస్. వి. రామమూర్తిగారు నిన్న సాయంకాలం ఉపన్యసించును, యిట్లు తెలిపిరి:- "ప్రతిప్రవక్తను అన్ని మతాలకు ప్రవక్తగనే ఎంచవచ్చును. ప్రతి మత ప్రవక్తయు భగవంతుడు ఒక్కడే యని తెలిపెను. హిందూ, క్రైస్తవ, ఇస్లాము మతములు మూడును విశ్వాని కంతకు ఒకానొకడు గలడనియు అతడే దేవుడనియు చెప్పుచున్నవి. హిందూమతం జ్ఞానప్రాధాన్యమయినది, ఇస్లాము భక్తి ప్రాధాన్యతగలది, క్రైస్తవమతం కర్మ ప్రాధాన్యతగలదని నాయూహ. ఇండియా ప్రపంచాని కంతకు పరిశోధనశాల (లేబరేటరీ) వంటిది. ఇచట హిందువులు, ముస్లిములు క్రైస్తవులందరు పర్స్పర కల్పలు సహృదయులు, మానవ కోటి యొక్క జ్ఞానం, అనుభవములనుబట్టి, విశ్వమర్మముల పరమార్థాన్ని తెలిసికోవాలను దృఢబుద్ధితో పనిచేయుచుందురు."

పట్టణ వార్తలు

వస్త్రాల అద్దకం నియమాలు

వస్త్రములపై అద్దకం గూర్చి కొన్ని నియమాలు విధించుచు ఇండియా ప్రభుత్వంవారు మార్చి 6 వ తేదీన ఒక ప్రకటన గావించిరి. ఇకముందు వస్త్రాల అద్దకం యంత్రం ఎవ్వరు ఉపయోగించరాదు. ఇస్త్రీ డాబాయంత్రాలున్నవారు వాటితో దినము నకు 11 గంటలకన్న ఎక్కువ పనిచేయరాదు. యంత్రాలు అమ వస్త్రాలను నూటికి 7 వంతుకు మించి అద్దకం చేయరాదు. 5% మాత్రం చేతితో అద్దకం చేయవచ్చును. అద్దకం చేయువారు అందుకని వస్త్రాలు కొనరాదు. రాష్ట్రీయ టెక్‌స్టయిల్ అధికారుల అనుమతిలేని దుకాణదారులు అద్దకం చేయించరాదు. ఎట్టి రంగులు ఉపయోగించాలో అనేక నియమములు ఆ పుస్తకమునందు సూచింపబడెను.

ఎరువుల లైసెన్సు ఉత్తరువు

మదరాసు మెయ్యారు వ్యాపారస్థుల లైసెన్సు ఉత్తరువు ప్రకారం నూనె కెక్కు, ఎముకలపొడి, చేపలపిండి, రసాయనపు ఎరువు లేవీగూడ లైసెన్సు లేనిది విక్రయింపరాదు, యీ రాష్ట్రము నుండి వేరు చోట్లకు ఎగుమతి చేయనూరాదని వ్యవసాయశాఖ డైరెక్టరుగారు ప్రకటించుచున్నారు.

ముస్లిము జాతీయవాదులు

సన్నరాష్ట్ర జాతీయముస్లిము సమ్మేళన కార్యకర్త ప్రథమసభ ఎ. ఎం. అల్లపిచ్చేగారి అధ్యక్షతను జరిగినపుడు సంఘ నిర్మాణ నియమాలు నిర్ణయించుటకు ఉప సంఘం నియమించబడెను.

రివెన్యూబోర్డు

ఇ. ఎ. గాను, ఇ. సి. పుడుగార్లు, రివెన్యూబోర్డు సభ్యులు 6 నెలలు 8 నెలల సెలవుపై పోయినందున, రివెన్యూ బోర్డు సభ్యులలో యీదిగువ మార్పులు జరిగినవి:

1 వ సభ్యుడు: డబ్ల్యు. స్కాట్‌బ్రవునుగారు సివిలు సప్లయిసు కమిషనరు.

2-సి. హెచ్. మాస్టరు మనుగారు, యుద్ధానంతర నిర్మాణశాఖ, మోటారు ట్రాన్సుపోర్టు

3-ఎ. ఎఫ్. డబ్ల్యు. డిక్సనుగారు, లాండు రివెన్యూ ఇరిగేషను కమిషనరు.

4-ఎ ఆర్. సి. వెట్టులేకుగారు ఎక్సైజు, కమర్షలు ట్రాన్సులు కమిషనరు.

5-ఎస్. రంగనాథనుగారు లాండు రిజిస్ట్రేషను కమిషనరు.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 13:

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిద్దంగులు) క్రొత్తరకం మెషినోపన్ను డిటో ఆఫీసువెం 57-12-0 59-7-0 వేరుపెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంటి) 1-కి రెక్కురకం 152-0-0 ఎక్సు పెల్లర్ (సేల్స్ టాక్సు తోసహా) 165-0-0 పెంకాయ నూనె 38 పౌనుగం డబ్బా 1-కి స్టాకులేదు కొబ్బరికాయలు (పిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కారడాచేరి 95-0-0-105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లడ వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంటి 200-0-0. చక్కెర: కాన్పూరు 52-6-0 53-1-0.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, మార్చి 12

న్యూయార్కు దూది: మార్చి 22.15 / 22.15 మే 22.10 / 22.10 జూలై 21.86 / 21.86 అక్టోబరు 21.30 / 21.30 డిసెంబరు 21.21 / 21.21 జనవరి 21.15 / 21.15 మార్చి 21.11 / 21.13 మే 21.01 / 21.03 జూలై 20-88/20-88

మిడ్లింగ్ హోజరు	22.44
జూలై (గరిష్టధర)	21.91
(కనిష్టధర)	Mutilated

జూలై వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21.74
నే. ముగింపు వెం	21.86

ఆంధ్రకిసాను సభానిషేధం

రవాణా సౌకర్యములు లేకుండుట కారణములు

మదరాసు, మార్చి 13: తెనాలిలో యీ నెలాఖరున జరుగనుండిన ఆంధ్ర రాష్ట్ర కిసానుసభ యేర్పాటుచేసినవారు అనుమతికై ప్రభుత్వవారికి వ్రాయగ, అనుమతివ్వకుండుటకు, ప్రస్తుతమున్న రవాణా సౌకర్యముల యిబ్బంది యొక ప్రధాన కారణముగ సూచింపబడినట్లు అధికారవర్గములందు విచారింపగ తెలిసెను. అనుమతి నిరాకరణకు యితర కారణములు కూడ తెలుపబడినవి. కాని ముఖ్యంగా వేలకొలది ప్రజ సమావేశము అయే సభలు ప్రస్తుత సమయంలో జరుగరాదని ప్రభుత్వవారి ఉద్దేశము. అందుకే పరమటితీరాన కూడ యిటువంటి సభకు అనుమతి యివ్వలేదు.

జిన్నా అనారోగ్యం

న్యూఢిల్లీ, మార్చి 12: జిన్నాసాహెబుగారు ఢిల్లీ రాగానే వైస్‌రాయితో మాట్లాడుతారని అనుకొన్నారు. అయితే ఆయన ఇక్కడికి రాగానే జలుబుపట్టుకొంది. అందువల్ల రాజప్రతినిధిని కలుసుకోవడము ఆగిపోయింది డాక్టర్లు జిన్నాగారిని సంపూర్ణముగా విశ్రాంతి తీసుకోమని సలహా యిచ్చారు.



సుఖమయిన నిద్ర!

స్టానిస్ట్రీట్ గ్రైపీస్

బిడ్డల కడుపులోని జబ్బులకు

ప్రకటించినది స్మిత్ స్ట్రానిస్ట్రీట్.

కలకత్తా బొంబాయి మద్రాసు కరాచి లక్నో అమృతసర్

SSK 10

చర్మసుందరి

గజ, తామర పాడలు

మచ్చలు, సమస్తచర్మవ్యాధులను నివారించును. డబ్బి రుం-8-0.

మోడల్ ఫార్మసీ, ఏలూరు.

ప్రొప్రయిటర్సు:- వేంకట్రామ అండ్ కో.

జె. డబ్ల్యు. డిపోవారి గ్రైప్ టానిక్.

పసిపిల్లల వైద్యమునత్రత్యేక నిపుణులు డాక్టరు ఐ. యస్. యర్ (ఆర్. ఐ. యం. పి) గారిచే తయారైనది.

కాకినాడలోమన దేశపు మూలికలతో

బిడ్డపుట్టిననాటినుండి నుపయోగించిన ఏవ్యాధి లున్నను నివారించి ఆరోగ్యమును, బలమును సదా కాపాడును. వేనకువేలు సీసాలు మందుల షాపులలోనేగాక అన్నిఅంగళ్లలోనూ అమ్ముచున్నారు.

ఏజెంట్లు. వి. యస్. నారాయణ సన్సు, హెడ్ ఆఫీసు. కాకినాడ

సబ్ ఏజెంట్లు: దక్షిణదేశానికి

కేశవరాం & కో 336. తంబుచెట్టి స్ట్రీటు, మెడ్రాస్.

ఇప్పుడు ప్రభుత్వం

ప్రజల వాడకపు వస్తువుల పంపిణీ కంట్రోలు చేస్తున్నది

దొంగనిల్వల, దొంగలాభాల నిరోధక చట్టములో ఒక భాగముగా ప్రజల వాడకపు వస్తువుల (పంపిణీపై కంట్రోలు) ఉత్తరువు యివ్వబడడం, ఇది 1944 జూలైలో చట్టముకావడం జరిగింది ఈ చట్టము ఉద్దేశ్యము అత్యవసరంగావున్న ప్రాంతాలకు ఆయావసరులు వెళ్ళడం, వరుసలు ఏ ఒకటి, రెండు పెద్ద రేపుపట్టణాలలోనో అమ్ముడు అయిపోకుండా చూడడం, మొదలైనవి.

ఈ ఉత్తరువు ప్రకారం—

1 షెడ్యూల్డు సరుకులను దిగుమతిచేసే ప్రతి వ్యాపారస్థుడునూ తనకు విదేశాలనుంచి ఏ సరుకు రావలసివున్నదో, లేదా వచ్చివున్నదో వివరాలను సివిల్ సప్లయిస్ శాఖ కంట్రోలర్ జనరల్‌కు తెలుపుతుండెయ్యాలి.

2 కంట్రోలర్ జనరల్‌వద్దనుంచి తనకు సలహాలు వచ్చేవరకు దిగుమతిచ్చిన సరుకును అమ్మరాదు. సరుకువచ్చిన సంగతిని తెల్పిన తరువాత 21 రోజులోపున తనకు సలహాలురానిచో వాటిని తను అమ్ముకోవచ్చును.

3 షెడ్యూల్డు సరుకులను స్థానికంగా ఎవరయినా తయారుచేస్తుంటే, ఆ సంగతి కంట్రోలరు జనరల్‌కు తెలియచెయ్యాలి. అంచనాప్రకారం నిర్మాణపు ఖర్చులు, తను ఏవిధంగా పంపిణీ చెయ్యదల్చుకున్నది ఆ వివరములు తెల్పాలి.

4 దేశంలో సరుకుల పంపిణీకోసం కంట్రోలర్ జనరల్ దేశమంతటా తను ఆమోదించిన ఏజంటులను ఏర్పాటుచేస్తాడు. షెడ్యూల్డు సరుకులు పంపిణీద్వారా మాత్రమే జరగాలి.

కంట్రోలర్ జనరల్‌కు ఎన్నో అధికారాలు వున్నాయి. తమ వ్యాపారంగురించిన వివరాలను పేటినయినా నాడనే ఆయన వ్యాపారస్థులను అడగవచ్చు. వర్తకుల అక్కవుంటు పుస్తకాలను రికార్డులను ఆయన తనిఖీ చెయ్యవచ్చు. సాధులను మొదలైనవాటిని ఆయన సోదాచెయ్యవచ్చును.

యు. పి. రాష్ట్రంలో
దొంగలాభాలు, దొంగనిల్వల నేరానికి
87 మందికి శిక్షలు
లక్నో, అక్టోబరు 17.

దొంగనిల్వల, దొంగలాభాల నిరోధకచట్టం సంవత్సరంగా పెట్టెంబరునెలలో యు. పి. రాష్ట్రంలో 32 ప్రాంతాలలో విచారణ జరిగిన 109 కేసులలో 87 నేరాల విషయంలో శిక్షలు విధించబడ్డాయి. అదే నెలలో 93 మందిపై కొత్తగా కేసులుపెట్టబడ్డాయి.

ఇటువంటి వార్తలకోసం వార్తాపత్రికలు చూస్తాయి. ప్రతివారం, అంతరంతరు ఎక్కువగా దొంగనిల్వలు చేసిన వర్తకులు, దొంగలాభాలు పొందిన వర్తకులు శిక్షలు పొందుతున్నారు.

సరియైన పంపిణీ కోరతను తీరుస్తుంది

షెడ్యూలులో ఇంతవరకు చేర్చబడినవి 31 రకముల వస్తువులు వున్నాయి. పూర్తి పట్టికను మేనేజర్ ఆఫ్ సప్లికేషన్స్, సివిల్ లైన్స్, న్యూఢిల్లీ అని వ్రాసి తెప్పించుకోవచ్చును.

HOARDING & PROFITEERING

HPPO

PREVENTION ORDINANCE

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్,
న్యూఢిల్లీ, శాఖవారి ప్రకటన

AAA 1325 TG

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.